17వ వసంతంలోకి

# సూర్య

అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా

మంగళవారం | 19 డిశంబరు 2023 | పేజీలు 10

## లిఫ్ట్ ఇరిగేషన్ ప్రతిపాదనలను పరిశీలించిన ఎమ్మెల్యే

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మిడ్ పెన్నార్ సౌత్ కెనాల్ నుంచి లిఫ్ట్ ద్వారా త్రాగు,సాగు నీరు అవసరాలకు మడుగుపల్లి కుంటలకు నీటిని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మిడ్ పెన్నార్ సౌత్ కెనాల్ కాలువను, అలాగే పుట్లూరు మండలం మడుగుపల్లి గ్రామంలోని బైయన్న కుంటను అధికారులతో కలసి పరిశీలించారు. హెచ్.ఎల్ .సి కెనాల్ నుంచి కుంటలకు నీటిని సరఫరా చేసే ప్రతిపాదిత అంశాలపై వారితో చర్చించారు. దాదాపు రూ.5.45 కోట్లు అంచనాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన పలు అభ్యంతరాలపై అధికారులతో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చర్చించారు. త్వరితగతిన సమగ్ర నివేదిక అందించాలని వారిని



మిగతా 2లో

## వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా
## రూ.25 లక్షల ఉచిత చికిత్సలు

– జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద చికిత్సల వ్యయపరిమితి రూ. 25 లక్షలకు పెంచి మరింత మెరుగైన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద రూ. 25 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందించడాన్ని, ప్రతిఇంటికి వెళ్లి ఆరోగ్యశ్రీ పై మరింత అవగాహన కల్పిస్తూ కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని ప్రారంభించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ మాధవరెడ్డి,ఎమ్మెల్సీ మంగమ్మ , వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్. వి. కృష్ణారెడ్డి, సిహెచ్ఎస్ డా.తిప్పేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్యం పొందడంపై ప్రచురించిన అవగాహన కరపత్రాలను, ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డులను ఆవిష్కరించారు.

మిగతా 2లో

## ఛీ..ఛీ (సీసీ).. రోడ్లు

- అంతా నాసిరకం.. ఆపై నో క్యూరింగ్
- ఇళముందు పరకపెట్టి ఊడిస్తే తేలుతున్న ఇసుక
- కరువైన అధికారుల పర్యవేక్షణ
- కాంట్రాక్టర్ అవినీతికి ఇదో పరాకాష్ట..

**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** మన చేతిలో అధికారులంతా కీలుబొమ్మలుగా ఉన్నంత సేపు నాసిరకం పనులు చేసి మన అక్రమ ధన దాహానికి పాల్పడిన తమకు ఎదురు ఉండదని అనుకున్నారో ఏమో కొందరు కాంట్రాక్టర్లు. అనంతపనే చేస్తున్నారు సిసి రోడ్ల నిర్మాణంలో. స్థానికుల ప్రయోజనాలు ఏమైపోతే నాకేమీ రోడ్లు వేసామంటే వేశామని చూపించి బిల్లులు దండుకోవడమే పరమావధిగా పెట్టుకున్నారు కొందరు ప్రబుద్ధులు. సాధారణంగా ఏ ప్రాంతంలోనైనా సిసి రోడ్డు వేస్తే 35 సంవత్సరాల పాటు చెక్కుచెదరకుండా ఉండాలి ఎందుకు ఖచ్చితమైన నిబంధనలు కూడా పాటించాల్సి ఉంటుంది. వాటన్నిటికీ తిలోదకాలిచ్చి మేము చెప్పిందే చేస్తాం చేసిందే ఉంటుంది అన్న చందంగా కొందరు కాంట్రాక్టర్ వ్యవహరిస్తూ ఉండడంతో ప్రస్తుత సిసి రోడ్లు ఛి ఛి అనే రీతిలో రోడ్లు ఉండడం పలువురిని మనోవేదనకు గురి చేయక తప్పడం లేదు. మండల కేంద్రమైన బత్తలపల్లి ఇటీవల నిర్మించిన సిసి రోడ్లు చూస్తుంటే ముక్కున వేలేసుకునే పరిస్థితి లేకపోలేదు. ఇక్కడ సిసి రోడ్ల నిర్మాణాలు సాగించి వారం పది రోజులు గడిచిందో లేదో వారు చేపట్టిన నాసిరకం సరైన క్యూరింగ్ పట్టకపోవడం వల్ల పెచ్చులు పెచ్చులుగా ఊడి ఇసుక సైతం బయటపడుతున్న పరిస్థితి బత్తలపల్లి లో చోటు చేసుకుంటోంది.

### రోడ్లన్నీ నాసిరకం... ఆపై నో క్యూరింగ్...

కాంట్రాక్టర్ల అవినీతిమయం వల్ల ప్రస్తుతం వేస్తున్న సిసి రోడ్లన్నీ

మిగతా 4లో



## నగరపాలక సంస్థలో 'స్పందన' నిల్

- అనంత నగరపాలక స్పందనలో అరుదైన ఘటన
- 500 అర్జీలు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి సెలబ్రేషన్
- స్పందన కార్యక్రమంపై సామాజిక కార్యకర్త అనిల్‌కుమార్ అసహనం

**అనంత కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పందన కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా అనూహ్యమైన స్పందన వస్తోంది. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అధికారులకు విన్నవించుకుంటున్నారు. స్పందన కార్యక్రమంలో భాగంగా అధికారుల పని తీరులో మార్పు మాత్రమే కాకుండా ప్రజలకు సైతం తమ సమస్యలు పరిష్కారం అవుతాయన్న ఒక భరోసా వచ్చిందని జగన్ సర్కార్ భావిస్తోంది. అయితే అనంతనగరపాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న మొక్కుబడిగా తంతుగా మారిపోయిందని సామాజిక కార్యకర్త అనిల్ కుమార్ తెలిపారు. సుమారు ఏడాది నుండి ప్రతి సోమవారం నగరపాలక సంస్థ అధికారులు నిర్వహించే స్పందనలో 18-12-2023 సోమవారం ఈ.ఈ సుధారాణికి ఇచ్చిన అర్జీతో 500 పూర్తి అయిన సందర్భంగా కేక్ కట్ చేసి స్పందన కార్యక్రమంలో ఉన్న అధికారులకు పంచి






పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటితో 500 అర్జీలు స్పందన కార్యక్రమంలో అధికారులకు సమాచారం కోసం ఇచ్చిన ఒక్క అర్జీకి నేటికీ సరైన సమాధానం నగరపాలక సంస్థ సిబ్బంది ఇవ్వకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. స్పందనలో శానిటేషన్ కోసం వాడే బ్లీచింగ్ పౌడర్ ,ఇల్లీగల్ హోర్డింగ్స్ గురించి, వర్టికల్ గార్డెన్ కు ఖర్చు చేసిన వివరాలు, ఎన్టీఆర్ మార్గ్ లో ప్లాంటేషన్ కోసం ఖర్చు చేసిన తదితర వివరాలపై సుమారు 500 అర్జీలు అధికారులకు అందజేసి సమాధానాలు కోసం వేచి

మిగతా 2లో

## నా అవినీతిపై వార్తలు రాస్తావా?
## మీ కథేంటో చూస్తా!!

– సూర్య విలేకరిపై చిందులు తొక్కిన టిపిఓ



**ధర్మవరం, మేజర్ న్యూస్ :** మా అవినీతిపై వార్తలు రాస్తావా.... నీ కథేంటో చూస్తాను చూడు అంటూ.... సూర్య విలేకరిపై ధర్మవరం మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగపు అధికారి సాయి ప్రసాద్ చిందులు తొక్కారు. ధర్మవరం మున్సిపాలిటీలోని టౌన్ ప్లానింగ్ సెక్షన్లో అవినీతి కంపు.... వాసులపై పడి పీక్కు తింటున్న తిమింగలాలు... ప్రతి పనికి ఓ రేటు పెట్టి వసూళ్లు అన్న ప్రత్యేక కథనం సూర్య పత్రికలో సోమవారం ప్రచురితమైన సంగతి తెలిసిందే. దీంతో ఆ శాఖ అధికారి ఏకంగా ఆ పాత్రికేయులను బెదిరించడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. సాక్షాలతో సహా ప్రత్యేక కథనాలు ప్రచురించినప్పటికీ వాటిని ఓర్వలేక ఆ అవినీతి అధికారి బెదిరింపులకు దిగడం సిగ్గుచేటని పట్టణవాసులే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి అవినీతిపరుడుని ఆ శాఖ నుంచి పంపించడమే

మిగతా 2లో

## వైసిపి ప్రభుత్వంలో ఐటీ రంగానికి పెద్దపీట..

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** వైసిపి ప్రభుత్వ హయాంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐటీ రంగానికి పెద్ద పీట వేసినట్లు ఐటీ విభాగపు జోనల్ ఇంచార్జ్ మంజునాథ్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో ఐటీ విభాగపు జోనల్ ఇంచార్జ్ మంజునాథ్ యాదవ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంజునాథ్ యాదవ్ మాట్లాడుతూ. ఐటి ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ గణనీయమైన వృద్ధిని నమోదు చేసిందన్నారు. 2018-19 నాటికి ఆంధ్రప్రదేశ్ ఐటి ఎగుమతులు రూ. 986 కోట్లు ఉంటే2022-23 నాటికి ఆంధ్రప్రదేశ్ ఐటి ఎగుమతులు రూ. 1867 కోట్లు చేరుకుందని తెలిపారు.జగన్ పై బురద చల్లటం, జగన్ పాలన పై విషం కక్కడమే లక్ష్యంగా టిడిపి, పచ్చ పత్రికలు కథనాలు రాస్తున్నాయని మండిపడ్డారు.రాష్ట్ర ఇమేజ్...ప్రజల భవిష్యత్ పైన బాధ్యత లేని రాతలతో మాయ చేసే ప్రయత్నమని.అంతిమంగా జగన్ ను దించాలని చంద్రబాబును అధికారంలోకి రావాలని లక్ష్యంగా కథనాలు రాస్తున్నారని ధ్వజమెత్తారు. మూడున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఏకంగా 194 ఐటీ కంపెనీలు ఏర్పాటు అయ్యాయని,రాష్ట్రంలో 2019కి ముందు ఐటీ కంపెనీల సంఖ్య 178 కాగా, ఇప్పుడవి 372కి చేరుకున్నాయని తెలిపారు. వాస్తవాలు విరుద్ధంగా ప్రచారం చేస్తున్న టిడిపి, పచ్చపత్రికలకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఐటీ విభాగం అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, బయపరెడ్డి, సుబ్బు రాయల్, శ్రీకాంత్, శరణ్ , ఇతర ఐటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రేపు ఉద్యోగ మేళా

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో ఫ్యూషన్ మైక్రో ఫైనాన్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యోగమేళాను ఈనెల 20న నిర్వహిస్తున్నామని సెంటర్ డైరెక్టర్ వైవి మల్లారెడ్డి తెలిపారు. ఉద్యోగ మేళాను నగర శివారులోని ఆర్డిటి స్టేడియం ఎదురుగా ఉన్న ఉప్పరపల్లి రోడ్డులోని ఆర్డిటి ఏఎఫ్ ఎకాలజీ సెంటర్లో ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నామన్నారు. ఇంటర్ పాస్, డిగ్రీ పాస్/ఫెయిల్ అయిన 22 నుంచి 32 సంవత్సరాల వయస్సు ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు అర్హులని ఆయన వెల్లడించారు. అభ్యర్థులకు తప్పనిసరిగా టూవీలర్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఎంపికైన అభ్యర్థులను ఉమ్మడి అనంతపురం జిల్లాలోని గుంతకల్లు, రాయదుర్గం, అనంతపురం, తాడిపత్రి, పెనుగొండ, కదిరి, గోరంట్ల, హిందూపురం, కళ్యాణదుర్గం, ఉరవకొండ తదితర ప్రాంతాలలో నియమించడం జరుగుతుందన్నారు. సంస్థ బ్రాంచులలో కూడా పనిచేయలవలసి ఉంటుందని అన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ప్రతినెల 15 వేల నుంచి 25 వేల వరకు అందించడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ బయోడేటా తో బుధవారం జరిగే ఉద్యోగమేలకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 6305900106, 95506 76098, 8328528338 నంబర్లకు సంప్రదించాలన్నారు. కావున నిరుద్యోగ యువతీ, యువకులు ఈ ఉద్యోగ అవకాశములను ఉపయోగించుకోవలసినదిగా ఆయన కోరారు.

## గడపగడపకు వైఎస్ఆర్సిపి ప్రచారం



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రంలోని రెండు ప్రధాన వార్డుల్లో సోమవారం తాడిపత్రి ఎమ్మెల్యే తనయుడు వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ హర్షవర్న్ రెడ్డి గడపగడప తిరిగి ప్రజా నిర్మించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ అభివృద్ధికే పట్టం పట్టాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, బాల రమేష్ బాబు, బాలిరెడ్డి బ్రహ్మానంద రెడ్డి, అవుకు రాజు, రామ్మోహన్ తో పాటు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైసిపి నాయకులు



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఒక అమ్మవారి శాలలో జరిగిన వివాహ వేడుకలో సోమవారం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, కాసా చంద్రమోహన్ పాల్గొన్నారు. నూతన దంపతులైన మనోజ్ కుమార్ రమ్యలను ఆశీర్వదించారు. ఎంపీటీసీ సభ్యులు బొంబాయి బ్రదర్స్, వెంకట్ నాయుడు, అవుకు రాజు, రామ్మోహనం, శాఖల ప్రతాపు పాల్గొన్నారు.

## ఉద్యోగులను బానిసలుగా చూస్తున్న అధికారిపై చర్యలు తీసుకోండి

### - ఉద్యోగ, మానవ హక్కుల సంఘాల నేతలు డిమాండ్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం ఏపీ ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో అకౌంట్ అధికారిణి అరుణిమ ఉద్యోగులను బానిసలుగా చూస్తోందని, సమయపాలన, ప్రభుత్వ ఆదేశాలను పాటించకుండా వ్యక్తిగతంగా తమ అఫీస్ నందు పాలన కొనసాగిస్తోంది అని ఆమె పై చర్యలు తీసుకోవాలని ఉద్యోగ, కమ్యూనిస్ట్, మానవహక్కుల పరిరక్షణ కమిటీ నేతలు డిమాండ్ చేశారు. ఈ సంధర్భంగా సోమవారం ఎస్ ఇ కార్యాలయం నందు ఫిర్యాదు చేశారు. ఆనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగుల సెలవు విషయం లోనూ, పని విషయం లోను ఆరునిమ ఉద్యోగులను అనేక రకాలుగా వేధిస్తోందని, మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడుతూ వారిపట్ల చులకన భావం కనపరుస్తోందని వెంటనే ఆమెపై చర్యలు



తీసుకోవాలని, లేకుంటే ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించే వరకూ వెనకడుగు వేసే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాకీర్, ఆల్లిపిరా, రాఘవేంద్రమ్మ, శశికల తో పాటు పలువురు పవర్ అఫీస్ ఉద్యోగులు, ప్రజా, మానవహక్కుల సంఘం నేతలు పాల్గొన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ ప్రతిపాదనలను పరిశీలించిన ఎమ్మెల్యే

మొదటి పేజీ తరువాయి

ఆదేశించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతన్నలకు సాగు, త్రాగు నీటి కొరత లేకుండా చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని విధాలుగా కృషి చేస్తున్నారన్నారు. హెచ్.ఎల్.సి కెనాల్ నుంచి కుంటలకు నీటిని అందించడం ద్వారా నీటి కొరత లేకుండా రైతులు, ప్రజలు సంతోషంగా ఉంటారన్నారు. ఈ కుంటలకు నీటిని అందించటం ద్వారా చుట్టుపక్కల గ్రామాలు జంగంరెడ్డి పేట, ఎల్లుట్ల, మడుగుపల్లి, మూగె తిమ్మంపల్లి గ్రామాల రైతులకు త్రాగు నీటి కొరత తీరనుంది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత



అధికారులు, వైఎస్సార్సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నా అవినీతిపై వార్తలు రాస్తావా?.. మీ కథేంటో చూస్తా!!

మొదటి పేజీ తరువాయి

కాకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న వాదనలు సర్వత్రా వినిపిస్తున్నాయి. సాక్షాత్తు పాత్రికేయలనుంచినే మామూలు వసూలు చేసిన ఘనుడిని ప్రశ్నిస్తే బెదిరిస్తాడా? అంటూ పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాత్రికేయుల నుంచి లంచంగా ఏకంగా రూ.25వేలు వసూలు చేసిన ఆ శాఖ అధికారులు సిబ్బందిని ఏమని పిలవాలో అర్థం కాని పరిస్థితి ధర్మవరం మున్సిపాలిటీలో నెలకొంటోంది. పట్టణ వ్యాప్తంగా ఎంతమంది ఆయనకు మామూలు ఇచ్చారు చెప్పడానికి సిద్ధంగా ఉన్నామంటూ పలువురు ముందుకు వస్తున్నారు. ఇటీవల స్టేట్ బ్యాంకు సమీపంలో ఓ ఇంటి యజమాని ఇల్లు నిర్మిస్తుండగా అతని వద్ద నుంచి కూడా డబ్బులు భారీ ఎత్తున వసూళ్లు చేసిన సంగతిని ఆ అధికారి మర్చిపోవడం నివ్వేరపోయేలా చేస్తుంది. చివరికి సచివాలయం సిబ్బందిని కూడా ఈ అవినీతి ఊబిలోకి లాగుతున్నది ఎవరో టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారులే చెప్పాల్సి ఉంటుంది. ప్రతినెల లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ అవినీతిని ప్రశ్నించిన వారినీ బ్లాక్ మెయిల్ చేయడం ఆ అధికారి అవినీతికి ఇదొక నిదర్శనంగా భావించాలని చెప్పవచ్చు. పాత్రికేయులనే బెదిరిస్తున్న ఆ అధికారి అవినీతిని నిత్యం బయట పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము. ఆ అధికారి తన చేతికి మట్టి అంటకుండా ఎవరెవరు ద్వారా వసూళ్ల కు తెర లేపుతున్నారు, అవన్నీ కూడా భవిష్యత్తులో సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

## వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.25 లక్షల ఉచిత చికిత్సలు

మొదటి పేజీ తరువాయి

పలువురు లబ్దిదారులకు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను జిల్లా కలెక్టర్ అరుణ బాబు,జిల్లా ఎస్పీ మాధవరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఆయా కుటుంబాలకు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను అందించడమే కాకుండా ఆరోగ్యశ్రీ కింది ఉచితంగా వైద్యం పొందడం, ఈ పథకం వల్ల కలిగే ప్రయోజనాలపై ఎఎన్ఎం, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది అవగా హన కల్పించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఆరోగ్యశ్రీ సేవలు పొందే విధానంపై రూపొందించిన ప్రత్యేక యాప్ తో పాటు కుటుంబంలో కనీసం ఒక వ్యక్తి దిశ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు.జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి విడత కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుకున్నామన్నారు. జనవరి నుంచి రెండవ విడత కార్యక్రమం ప్రారంభమౌతుందన్నారు. గ్రామం, పట్టణం, వార్డుల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 5.33లక్షల కుటుంబాలకు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డును అందించడం జరుగుతుందన్నారు. వీటిని ఆయా ప్రాంతాల్లో సంబంధిత ప్రజాప్రతినిధుల సమక్షంలో ఆయా కుటుంబాలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రేపటి నుంచి గ్రామ స్థాయిలో ఈ కార్యక్రమం ప్రారంభమౌతుందన్నారు. ప్రస్తుతం కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల ద్వారా ఉచితంగా వైద్యం ఎలా చేయించుకోవాలి? ఎక్కడికి వెళ్లాలి, ఆరోగ్య సేవలు ఎలా పొందాలి, ఎవరిని అడగాలి అనే ఇలాంటి సందేహాలు అన్నింటిని నివృత్తి చేసుకొవచ్చునని కలెక్టర్ తెలిపారు. అనంతరం పలువురికి స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. కదిరి ఏరియా ఆసుపత్రికి చెందిన హరికృష్ణ నిరంతరం ప్రజలకు వైద్య సేవలు అందించిన నందునకు అభినందిస్తూ సేవా ఆరోగ్య మిత్రా ప్రశంసా పత్రాన్ని అందించి రూ.5000 నగదును జిల్లా కలెక్టర్ అందజేశారు.

## నగరపాలక సంస్థలో 'స్పందన' నిల్

మొదటి పేజీ తరువాయి

చూస్తున్నన్నారు. నేటికీ అధికారులు సరైన సమాధానం ఇవ్వక పోవడంతో 500 అర్జీలు పూర్తి సందర్భంగా కేక్ కట్ చేసి సెలబ్రేషన్ చేసి అందరూ ఆశ్చర్యపోయేలా ఉంటుందని ఇప్పటికైనా నగర పాలక ఉన్నతాధికారులు విషయం తెలుసుకొని నేను అడిగిన అర్జీలకు సమాధానాలు ఇస్తారని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు.

**సాధారణ ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేనా..?**

అనంతపురం నగరపాలక సంస్థలో జరుగుతున్న అవినీతిపై అనంతపురం డిస్కవరీ అనిల్ కుమార్ ప్రతి విషయాన్ని ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరిగిన క్షణము ఆలస్యం లేకుండా ప్రజలకు తెలియజేస్తున్నారు. దీంతో నగరపాలక సంస్థలో అనిల్ కుమార్ అంటే తెలియని వారు లేరు. అలాంటి అనిల్ కుమార్ కే అధికారులు స్పందనలో అర్జీలు ఇచ్చిన సరైన సమాధానం ఇవ్వకపోవడంపై అనేక విమర్శలు తలెత్తుతున్నాయి. ప్రతిక్షణం అధికారుల అవినీతి చూపే ఆయనకే అడిగిన సమాచారం ఇవ్వలేదంటే సాధారణ ప్రజలకు సమస్యలు స్పందనలు పరిష్కారం అయ్యేనా.... అనే విమర్శలు లేక పోలేదు. రోజు పత్రికల్లో నగరపాలక సంస్థలో జరుగుతోందని అవినీతిపై తూర్పారపడుతున్న అనంత నగర పాలక సంస్థలో పాలనపై మేయర్ , కమిషనర్ ల పర్యవేక్షణ కొరవడిందా..? అనే సందేహాలు ప్రజల్లో వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఇప్పటికైనా పాలక వర్గము ఉన్నతాధికారులు పాలనపై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఇచ్చే వినతులపై వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

## తహాశీల్దార్‌కు వినతి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండలంలో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న పాత్రికేయులు సోమ వారం తహాశీల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రజలకి, ప్రభుత్వానికి వారధిలా ఉంటూ నిరంతరం ప్రజాసమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారంకు తమ వంతు కృషి చేస్తున్న పాత్రికేయులు ప్రభుత్వ ఇంటి పట్టాలని మంజూరు చేయాలని కోరారు. తహాశీల్దారు స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టి తీసుకు వెళ్ళి వారి ఆదేశాలు మేరకు అమలు చేస్తామన్నారు. మండ లపాత్రి కేయులు పాల్గొన్నారు.



# పార్టీలు, పదవుల కంటే ప్రజలే ముఖ్యం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం గుత్తి కో-ఆపరేటివ్ బ్యాంకు పామిడి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి గుత్తి కోఆపరేటివ్ బ్యాంక్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆర్ జితేందర్ గౌడ్, మధుసూదన్ గుప్తా అనంతపురం టౌన్ బ్యాంక్ అధ్యక్షులు జేఎల్ మురళి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. అనంతరం సమావేశం టౌన్ బ్యాంక్ అధ్యక్షుడు జిల్లాన్, ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు అనంతరం విశాఖపట్నం మాజీ శాసనసభ్యులు మన్యం,ఆంజనేయులు పలువురు మాట్లాడుతూ కో-ఆపరేటివ్ బ్యాంక్ గుత్తి పట్టణంలో అన్ని కోఆపరేటివ్ బ్యాంకు ను కంటే ఎక్కువ కస్టమర్లను ఖాతాదారులను రోజురోజుకు అభివృద్ధి చెందుతుంది అంటే ఇక్కడికి వచ్చిన తర్వాత తెలిసినది ఇక్కడ ఉన్నటువంటి శాసనసభ్యులు మాజీ శాసనసభ్యులు మా బ్యాంకు అభివృద్ధికి ఎటువంటి రాజకీయం చేయకుండా అభివృద్ధికి తోడ్పడటం చాలా సంతోషంగా ఉందన్నారు అనంతరం శాసనసభ్యులు వెంకటరామిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ మధుసూదన్ గుప్తా మాట్లాడుతూ ఈ వేదిక పై మేమందరం కలిసామంటే ముఖ్యంగా జిలాన్ భాష చాలా కష్టపడ్డారు ఏది ఏమైనా పామిడి పట్టణంలో ఈ బ్యాంకు ఏర్పాటు చేయడం చాలా శుభ పరిణామం ఎందుకంటే ఇక్కడ ప్రతి ఒక్కరికి రుణాలు ఇవ్వడం జరుగుతుంది సైకిల్ తొక్కే వారి నుంచి కోటీశ్వరుల వరకు అందరికీ రుణాలు ఇస్తూ అందరినీ ఆధారాలను పొందడం ఈ బ్యాంకు



ఉద్దేశం అన్నారు. ముఖ్యంగా ఈ వేదిక పోయిన ముగ్గురు ఉన్నామంటే పార్టీలు వేరైనా మేమందరం ప్రజల కోసం కలిసిమెలసి ఇలా కార్యక్రమానికి జరిగినప్పుడల్లా కలుస్తూ ఉండటం మాకు చాలా సంతోషకరంగా ఉంటుంది ఏది ఏమైనా ఈ బ్యాంకులో డబ్బు దాచుకుంటే మీకు గ్యారెంటీగా సహకార సంఘం అధ్యక్షులు పాలకవర్గం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది అధికార ప్రతిపక్ష జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని

## దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి సందర్శించి షష్టి ఉత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. సోమవారం శ్రీవల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణోత్సవానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డిని ఆలయ అధికారి అంగదాల కృష్ణయ్య, ఆలయ అర్చకులు పి.వి నాగరాజు శర్మ, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఎం సి కరిబసప్ప ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి చెంత ఆయన పేరు మీద ప్రత్యేక పూజలు జరిపిన అర్చకులు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి కి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీవల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణాన్ని తిలకించి, తలంబ్రాలు వేసి సతీసమేత స్వామి వారిని ఆశీర్వదించారు. తదుపరి రుత్వికులు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డిని



ఆలయ అధికారి అంగదాల కృష్ణయ్య, ఆలయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో శాలువాలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వన్నప్ప, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కొడికి గోవిందు, పార్టీ సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్, గిరిశాల విశ్వనాథ్, విశ్రాంత ఉపాధ్యాయులు ఎర్రి స్వామి, పెన్నహోబిలం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం శ్రీవల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణోత్సవం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం షష్టి ఉత్సవాలను పురస్కరించుకొని పూజా కార్యక్రమాలు వేడుకగా నిర్వహించారు. ఆలయ అధికారి అంగదాల కృష్ణయ్య ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు పి.వి నాగరాజు శర్మ వేకువ జామునే స్వామివారికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు చేశారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకులు షష్టి నీ పురస్కరించుకొని ఉదయాన్నే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూలమూర్తికి అభిషేకం, సుగంధ పరిమళాలతో విశేష అలంకరణ చేశారు. సుబ్రహ్మణ్యగాయత్రి,హవనము, పూర్ణాహుతి, బ్రహ్మచారులకు పూజ, తదుపరి అభిజిత్ లగ్నము నందు శ్రీవల్లి, దేవసేన సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణోత్సవాన్ని వేడుకగా జరిపారు. తదనంతరం మహా మంగళ హారతి, భక్తులకు తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. సాయంత్రం సతీసమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ మూర్తుల గ్రామోత్సవాన్ని వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పివి దివాకర్ శర్మ, పివి శివకుమార్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు బి వేమన్న, జి శంకరయ్య, కెటి విజయలక్ష్మి, జికె సుబ్బలక్ష్మి, ఉత్సవ



కమిటీ సభ్యులు కె రామారావు, విశ్రాంత అధ్యాపకులు కెకె ప్రసాద్ సమస్త భక్తులు పాల్గొన్నారు.

### ఎర్రగుడిలో 'బాబు షూరిటీ

## భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎర్రగుడిలో నియోజవర్గ టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు సోమవారం ఎర్రగుడి గ్రామంలో టిడిపి కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందించి భవిష్యత్తు గ్యారెంటీ విషయాలను వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంతమంది విద్యార్థులు ఉంటే వారందరికీ ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.15000లు ఆడబిడ్డ నిధి నుంచి 18 సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకి రూ.1500లు, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచ్చితంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి రైతుకు ఏటా 20000 వేల ఆర్థిక సాయం పేదలకు సంపన్నులు చేయడానికి ప్రత్యేక పథక రూపకల్పన గురించి ప్రజలకు



వివరించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన, చిరంజీవి, అశోకు, నాగరాజు, రఘురాములు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనరిక్ మందులు అందుబాటులో ఉండాలి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పేద ప్రజల ప్రయోజనార్థం తక్కువ ధరలకే మందు బిళ్ళలు అందే విధంగా ప్రభుత్వం జనరిక్ మందుల షాపులు కొనసాగిస్తున్నాయని, కనీసం జనరిక్ మందులు ఎక్కడ లభిస్తాయో బాధితులకు తెలియడం లేదని సిపిఎం కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య అన్నారు. జనరిక్ మందుల దుకాణాన్ని బాధితులకు అందుబాటులో ఉండే విధంగా, ప్రభుత్వ ఆసుపత్రికి దగ్గరలో ఏర్పాటు చేయాలని కోరుతూ సిపిఎం నాయకులు తహశీల్దార్ శ్రీధర్ మూర్తికి సోమవారం స్పందన లోవినతి పత్రాన్ని అందజేశారు. జనరిక్ మందుల దుకాణం ప్రభుత్వ ఆసుపత్రి కి దగ్గరలో, రోగులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు తహశీల్దార్ ను కోరారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి న్యాయం చేస్తానని తహశీల్దార్ శ్రీధర్ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి, జ్ఞానమూర్తి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## భార్య మాట్లాడలేదంటూ భర్త ఆత్మహత్య

**యాడికి, మేజర్ న్యూస్ :** కట్టుకున్న భార్య మాట్లాడలేదని మల్లికార్జున (26) లుంగితో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉరవకొండ పట్టణానికి చెందిన మల్లికార్జున యాడికి చెందిన యశోద అనే ఇద్దరికీ మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిపించారు. వీరికి ఒక కూతురు ఉందని అయితే ఆదివారం రోజు ఉరవకొండ నుంచి ఈ యాడికిలో శుభకార్యం పై భార్య పిల్లలు కలిసి యాడికి చేరుకున్నారు. అయితే తన వారి మాట్లాడలేదని మల్లికార్జున తన తండ్రి మారినకు ఫోన్ చేసి నేను ఆత్మహత్య చేసుకుంటానని చెప్పినట్లు తండ్రి మారినా తెలిపాడని పోలీసులు తెలిపారు. సోమవారం సాయంత్రం నూతనంగా నిర్మిస్తున్న ఒక నివాసానికి ఇనుప పైపుకు తను లుంగీతో ఉరివేసుకోక ఈ సంఘటన గమనించి భార్య చుట్టుపక్కల వారిని కేకలు వేసి పిలిపించడం వినిపించిందని, అనంతరం చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ఆసుపత్రికి తరలించినట్లు తరలించినట్లు ఎస్సై తెలిపారు.



## మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యుడు వెంకటరామిరెడ్డి పామిడి పట్టణంలో 15వ వార్డుకు చెందిన సురేఖ కిడ్నీ వ్యాధితో బాధపడుతుంటే ఆ కుటుంబ సభ్యులు మా కూతురికి మెరుగైన వైద్యం అందించాలని శాసనసభ్యులకు తెలియజేయడంతో స్పందించిన శాసనసభ్యులు మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ కుటుంబం కూడా బాధపడుతున్నారని తన దృష్టికి వస్తే తన వంతు సహాయం చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పప్పుశనగ పంట పొలాల పరిశీలన

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** మండలంలోని దోనిముక్కల, కసాపురం గ్రామాలలో సాగు చేసిన పప్పు శనగ పంటను మండల వ్యవసాయ అధికారి కే స్వాతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతము అక్కడక్కడ పప్పుశనగలో శనగ పచ్చ పురుగు ఉందని, ఇది పప్పు శనగలో గింజలను తిని ఎక్కువ నష్టం చేస్తుందని తెలియజేశారు. కావున దీని నివారణకై క్లోరో పైరిఫాస్ 50% ఇసి 2ఎంఎల్/లీటరు, ఇమా మెక్టిన్ బెంజోట్ 5%ఎఫ్‌జి 1గ్రాము/లీటరు + ల్యాండా సైహలోత్రిన్ 2.5% ఇసి 2ఎంఎల్/లీటరు, ఇమా మెక్టిన్ బెంజోట్ 5%ఎఫ్‌జి 1గ్రాము/లీటరు + నోవాల్యురాన్ 1.5ఎంఎల్/లీటరు స్ప్రే చేసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది భార్గవ్, తిరుపాలు, నాగరాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు. అలాగే రబీలో పంట వేసి ఈ క్రాప్ చేయించుకొని రైతులు ఇంకా ఎవరైన వుంటే వారి సంబంధిత ఆర్‌బికెలో మా ఆర్‌బికె సిబ్బందిని కలిసి రబీ ఇక్రాప్ నమోదు చేసుకోవాలని ఎఓ రైతులకు సూచించారు.



# సమస్యలకు నిలయంగా వసతి గృహాలు

**- కనీస మౌలిక సదుపాయాలకు నిధులు కేటాయించని ప్రభుత్వం**

**- జనసేన నాయకుల మండిపాటు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల నిర్వహణను గాలికి వదిలేయడంతో అవి సమస్యలకు నిలయంగా మారాయ ని జనసేన నాయకులు, వీర మహిళ లు, జనసైనికులు మండిపడ్డారు. జన సేన జిల్లా అధ్యక్షులు, అనంతపుర ము అర్బన్ ఇంచార్జ్ టీ.సి.వరుణ్



సూచనల మేరకు అనంతపురము న్యూ టౌన్ జూనియర్ కళాశాల బీసీ బాయ్స్ హాస్టల్‌లో జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, రాయలసీమ ప్రాం తీయ మహిళ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి, జిల్లా కార్య దర్శి సిద్దులు మాట్లాడుతూ... వసతి గృహంలో ఆరుగతులు ఉంటే అందులో 300 మంది ఉంటున్నారని. విద్యార్థుల సంఖ్య తగ్గట్టుగా గదులు మరుగుదొడ్లు లేవన్నారు. మరుగుదొడ్ల నుంచి వచ్చే మురుగునీటిని హాస్టల్ ఆవరణంలో కాలవకు వదిలేయడంతో దుర్వాసన వెదజల్లుతోందని. ఆ పక్కనే భోజన చాలా ఉండడంతో విద్యార్థులు అనారోగ్యానికి గురవు తున్నారన్నరు. వసతి గృహాల కనీస మరమ్మతులకు నిధులు కేటాయించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వర య్య, ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, కార్యదర్శులు రాపా ధనుంజయ్, సంజీవ రాయుడు, కిరణ్ కుమార్, సిద్ధూ, అవుకు విజయకుమార్, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు, హుస్సేన్, దరాజ్ భాష తదితరులు పాల్గొన్నారు.

# పులి వాహనంపై శ్రీమణికంఠస్వామి ఊరేగింపు

ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ :



మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్త పల్లి బంగారు బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి నవరాత్రి ఉత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం 3వరోజు ప్రత్యేకంగా అలంక రించిన వన్ పులివా హనంపై శ్రీమణికంఠ స్వామిని ఊరేగింపు నిర్వహించారు. ఓడిచెరువు, వడ్డివారి పల్లి, ఎం.కొత్తపల్లి తదితర గ్రామ పురవీధుల్లో భక్తుల దర్శనర్థం నిర్వహించినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ వెంకటరెడ్డి వందలాది మంది భక్తు లకు తీర్థప్రసాదాలు అందించగా, అయ్యప్పస్వామి మాలధారణ భక్తులకు నల్లగుట్టప ల్లికి చెందిన నరసిం హారెడ్డి రాత్రి పూట అల్పాహారం బిక్ష ఏర్పాటు చేసినట్లు అయన తెలిపారు.

# నీలకంఠాపురంలో ఘనంగా సుబ్రమణ్య షష్టి వేడుకలు

మడకశిర మేజర్ న్యూస్ : నీలకంఠాపురం గ్రామంలోని శ్రీ నీలకంటేశ్వర సామూహిక దేవాలయంలో అంగరంగ వైభవంగా శ్రీ సుబ్రమణ్య షష్టి వేడుకలు జరిగాయి. సుబ్రహ్మణ్యస్వామి షష్టిని ప పురష్కరించుకోని ఆలయం లో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి మూలవిరాట్ కు విశేష అలంకరణతో అలరిం ప చేశారు. షష్టి సందర్భంగ సుబ్రహ్మణ్య



స్వామి ఆలయంలో ఉదయం స్వామి వారికి అర్చకులు పంచామృత అభిషేకం మరియు ప్రత్యేక అలంకరణ" నిత్యహోమం నిర్వహించారు. అనంతరం స్వామి వారిని ఆలయ మాడ వీధుల్లో ప్రకారోత్స వం చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణలతో కలిసి, పెళ్లి కాని బ్రాహ్మలకు వస్త్రాలు సమర్పించి వారి ఆశీర్వాదం తీసుకొన్నారు ఆలయ కమిటీ చేర్మేన్ సునీతా ,రఘువీర దంపతులు. తదనంతరం మధ్యాహ్నం షష్టిని పురష్కరించుకొని సాంప్రదాయ బద్దంగా వస్తున్న బ్రాహ్మణ బోజన కార్యక్రమాలో బ్రాహ్మణలు భోజనం తినేసిన ఎంగిలి ఆకులను (ఎంగిలి పులి విస్త రులు ) ఎత్తేసి,వాటిని నెత్తిన పెట్టుకొని నీళ్ళల్లో పారేసిన మాజి మంత్రి రఘువీరా సతీమణి సునీత రఘువీర్ 'షష్టి వేడుకల్లో పాలు పంచు కోవడానికి రాష్ట్ర , రాష్ట్రేతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో బ్రాహ్మణులు, భక్త జన సందోహం తరలిచ్చి దైవ కార్యక్రమంలో పాల్గొని భక్తి ప్రపత్తులు చాటుకున్నారు.

# జీతాలు పెంచాలని నిరసన

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ నందు పనిచేసే సెక్యూరిటీ గార్డ్,శానిటేజేషన్ పనిచేసే కార్మికులకు పెండింగ్ లో ఉన్న జీతాలు ఇవ్వాలని,1 వ తేదీన జీతాలు ఇవ్వాలని పీ ఎఫ్, ఈ ఎస్ ఐ సక్రమంగా అమలు చేయాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను రెగ్యులర్ చేయాలని తదితర డిమాండ్లతో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మల్లికార్జున నగర కార్యదర్శి వికే కృష్ణుడు, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.చిరంజీవి, నాయకులు వెంకటేష ,కుల్లయమ్మ తదితరులు పాల్గొన్నారు.




# ఇంటి పట్టాల పంపిణీపై రివ్యూ నిర్వహించిన ఎమ్మెల్యే..

**- అర్హులకు ఈనెల 21న ఇంటి పట్టాలు పంపిణీ**

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని మున్సి పల్ కౌన్సిల్ హాల్ నందు అధికారులు, గ్రామ రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బం దితో సోమవారం కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి హౌసింగ్ పై రివ్యూ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి ప్రతి పేదలం దరి సొంతింటి కల నెరవేర్చేందుకు, ఇంటి పట్టాల పంపిణీ చేయ డమే కాకుండా గృహ నిర్మాణానికి గృహాన్ని మంజూరు చేయడం జరుగుతున్నదన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇంటి పట్టాలను అందజేసేం దుకు అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మ దినం ఈనెల 21 తేదీ నాడు పేదలకు ఇంటి పట్టాలను పంపి ణీ చేసే లేఅవుట్‌లో పేదలకు ఇంటి పట్టాలను అంద జేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అప్పటి వరకు పూర్తిస్థాయిలో పనిచేసే పేదల



ఇంటి పట్టాల పంపిణీలో నిమగ్నం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భర్త వైసిపి నాయకులు పరికి సాధిక్, వైసీపీ పట్టణ అధ్యక్షుడు కొలిమి జిలాన్, ప్రణీత్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి ,హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జె.ఎన్.టి.యు.ఏ ఆప్కోస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పడి రెండు సం వత్సరం పూర్తయిన సందర్భంగా జిల్లా కార్యవర్గం, కమిటీ సభ్యులు, ఉద్యోగుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశం లో నాయకులు మాట్లాడుతూ రెండేళ్ల కాలంలో అసోసియేషన్ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కారానికి కృషి చేసాము, భవిష్య త్తులో ఎటువంటి సమస్యలు వచ్చిన ఉద్యోగులకు అసోసియేషన్ అండగా ఉంటుందని తెలిపారు. రెండేళ్ల కాలంగా అసోసియేషన్ కు సహకరించిన ప్రతి ఉద్యోగికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పలు సమస్యల పై ఉద్యోగులు లతో కలసి చర్చించారు త్వరలో ఈఎస్ఐ సహకారంతో హెల్త్ క్యాంప్ నిర్వహణ, ఉద్యోగు సభ్యత్వ నమోదు కార్యక్రమం పలు అంశాలపై చర్చించారు.రాబోయే రోజుల్లో కూడా అందరి సహకారంతో మంచి జరిగేలా పని చేస్తా మని తెలిపారు.ప్రస్తుతం ఉన్న అసోసియేషన్ సభ్యులు రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పలువురు ఉద్యోగులు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



ప్రెసిడెంట్ ఓ. శిరిష్ రెడ్డి సెక్రెటరీ డి. వెంకట రాముడు, ట్రెజరర్ డి. రహమతుల్లా, వైస్-ప్రెసిడెంట్ యం. క్రిస్టియ్యా, జాయింట్-సెక్రెటరీ ఏ. సాయినాథ్, కన్వీణర్ జి. దివాకర్ , ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ బి. పవన్ కుమార్, యన్. మధుసూదన రెడ్డి, యం. వెంకట రమణ, పి. మహమ్మద్ రఫీ, జి. శశికళ, నాగ భాస్కర రావు వీరితో పాటు ఉద్యోగులు మహేష్, రామకృష్ణా రెడ్డి, రవిశంకర్ రెడ్డి, ప్రసాద్, రాము, విరేశ్ కుమార్ రెడ్డి, బారతమ్మ, దనుంజయ, హారహావర్ధన్ పాల్గొన్నారు.

# ఛీ..ఛీ (సీసీ).. రోడ్లు..

మొదటి పేజీ తరువాయి

నాసిరకంగా మారి పెచ్చులూడిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. సిసి రోడ్ల ఏర్పాటు చేసేటప్పుడు అధికారుల పర్యవేక్షణలో సాగాల్సి ఉంటుంది. అయితే అధికారులు అదేమీ పట్టించుకోకపోవడం వల్ల కాంట్రాక్టర్ తమ స్వలాభం కోసం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నాసిరకం పనులు చేయడం వల్ల వారి పనులు ఆదిలోనే అభాసు పాలవుతున్నాయి. అధికారులు కాంట్రాక్టర్లు అవినీతిమయం వల్ల 35 సంవత్సరాలు చెక్కుచెదరకుండా ఉండాల్సిన సిసి రోడ్లు 35 రోజులు కూడా ఉండకుండానే తిరగబడడం పలువురిని ఆందోళనకు గురిచేస్తోంది. కాసులకు కక్కుర్తి పడిన కాంట్రాక్టర్లు ఇష్టానుసా రంగా ప్రవర్తించడం వల్లే ఈ పరిస్థితి దాపురిస్తోందని ఆ కాలనీ వాసులు గగ్గోలు పెడుతున్నారు. సిమెంటు రోడ్డు వేసిన తర్వాత నెల రోజుల పాటు క్యూరింగ్ పెట్టడం వల్ల రోడ్డు భద్రత మరింత పెరిగే అవకాశం ఉంది ప్రస్తుతం అక్కడ ఒకటి రెండు రోజులు మాత్రమే నీళ్లు పెట్టడం ఆపై వదిలేయడం వల్ల ఇటీవల ధర్మవరం రోడ్డు సమీపంలో వేసిన సిమెంటు రోడ్డు పూర్తిగా డామేజ్ గా మారిపోతోంది. ఎక్కడికక్కడ చెక్కలు చెక్కలుగా ఊడిపోవడం ఇంటి ముందర మహిళలు పరకతో ఊడుస్తుంటే ఇసుకంత తేలుతుండడం కాంట్రాక్టర్ల పనితీరుకు నిదర్శనంగా మారుతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అరకొరగా సిమెంటు ఇసుక....**

సిమెంటు రోడ్లు వేయాలంటే దానికి సంబంధించిన మెటీరియల్ ఎంత మేర వాడాలో అంతవరకు వాడితేనే రోడ్లలో నాణ్యత ఉంటుంది. కొందరు కాంట్రాక్టర్ల స్వార్థ చింతనతో నాసిరకం పనులు వాడటంలో భాగంగా సిమెంటు రోడ్లు వేసిన కొన్ని రోజులకే పాడైపోయే పరిస్థితి ఏర్పడుతోంది. మూడున్నర క్యుబిక్ మీటర్ కు 20 మూటలు సిమెం టు, అందుకు సరిపడ ఇసుక, వివిధ రకాల కంకర వాడాల్సి ఉంటుం ది. ఇందులో అధిక రేట్లు ఉన్న మెటీరియల్ తగ్గించి ఉపయోగించడం వల్ల నాణ్యత ప్రశ్నార్ధకంగా మారిపోయే పరిస్థితి తలెత్తుతోంది. వీటితో పాటు క్యూరింగ్ కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది. క్యూరింగ్ ఎంత బాగా ఉపయోగిస్తే అంత నాణ్యతకు బలాన్ని చేగుస్తుంది. ఒక నెల రోజుల పాటు పీకలు కట్టి అందులో నీరు పెట్టి నీరు పెట్టడం ద్వారా 24 గంటలు నీటితో ఉండాల్సి ఉంటుంది. అలా ఉన్నప్పుడే సిసి రోడ్లు



గట్టి మన్నికకు నిదర్శనంగా నిలుస్తుంది. ఈ నిబంధనలు పాటిం చకపోతే ఆ రోడ్లు ఎలా అవుతారమెత్తుతాయో చెప్పనవసరం లేదు.

**అధికారుల పర్యవేక్షణ ఏది....**

ఏవైనా అభివృద్ధి పనులు చేపట్టాలంటే అధికారుల పర్యవేక్షణ ఖక్షితంగా పాటిస్తేనే ఆ పనులు దీర్ఘకాలికంగా ఉంటాయి. ఎప్పుడైతే పర్యవేక్షణలో లోపం ఏర్పడుతుందో ఆ పని పనితీరు కూడా అలాగే ఉంటుందనడానికి బత్తలపల్లి లో ఇటీవల వేసిన సిసి రోడ్లు నిర్మాణమే అందుకు తార్కాణం. కొందరు అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మకు కావడం వల్లనే పనులలో నాణ్యత కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని అలా కాకుండా నిజాయితీగా వివరిస్తే ఆ పనితీరే మరోలా ఉంటుందన్నది చెప్పనవసరం లేదు. అధికారులు నీతి నిజాయితీగా వ్యవహరిం చినప్పుడే సమాజం పురోభివృద్ధి సాగుతుందన్నది పచ్చి నిజం.

**వేసిన రోడ్లు పగలగొట్టుకుంటున్న స్థానికులు**

రోడ్లు వచ్చాయని సంబరపడ్డాలో వచ్చిన రోడ్డు వల్ల పై కాలనీ నుండి వచ్చే నీరు తమ ఇంటి ముందు నిలబడుతుందని బాధపడాలో అర్థం కాని పరిస్థితిల్లో కాలనీవాసులు ఉన్నారు. వేస్తున్న కాంట్రాక్టర్ ఆలోచన లేక వేశారు అర్థం కాక స్థానికులు తమ ఇంటి వద్ద నిలబడిన నీరు దిగువకు పంపటానికి కొత్తగా వేసిన సిమెంటు రోడ్డు మధ్యలో గుంతలు కొట్టి నీటిని పంపిస్తున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి పరిటాల సునీత...

రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన పూల ముత్యాలప్ప గత వారంలో మరణించగా సోమవారం మాజీ మంత్రి పరిటాల సునీత మండల తెదేపా నాయకులతో కలిసి వారి ఇంటికి



వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పాపిరెడ్డి పల్లి గ్రామంలో పూల రంగయ్య గత రాత్రి అనారోగ్యంతో మరణించగా సోమవారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి భరోస కల్పించారు. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ సుధాకర్ మాజీ ఎంపీపీ పరంధామ యాదవ్ హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య తదితరులు బాధిత కుటుంబాలను పరామర్శించారు.

## జనసేనలోకి పలువురు చేరిక

కదిరిటౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ సమక్షంలో గాండ్లపెంట మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురు యువకులు, చామ లగొంది మాజీ ఉప సర్పంచ్ రామ్మోహన్ పార్టీలోకి చేరారు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్



భైరవ ప్రసాద్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంలోనే స్వతంత్ర సమరయో ధులు గాజుల నరస య్య కుమార్తె సత్య వతి విజయవాడ పార్టీ కార్యాలయంలో జన సేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆధ్వ ర్యంలో చేరిన శుభ సందర్భంగా అమే ఇంచార్జ్ భైరవ ప్రసాద్ ని మర్యాద పూర్వ కంగా కలిశారు .ఈ సందర్భంగా ఇన్చార్జ్ భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో సత్యవతి కి సన్మానించి పార్టీలోకి సాధారణంగా ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు చలపతి, రవీంద్ర నాయక్, రవికుమార్, చౌదరి, టౌన్ ప్రధానకా ర్యద ర్శులు అంజిబా బు, ప్రతాప్, వంశీ, రాహుల్, శివయ్య, చంద్రమోహన్,రఘు, భాషా, శంకర్ నాయక్, ఈశ్వర్ నాయక్, సునీత, శ్యామల, మహేష్, పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంజీవని.. డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ
### - ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి



అమడగూరు, మేజర్ న్యూస్ : నిరుపేదల పాలిట వైయస్సార్ ఆరోగ్యశ్రీ ఓ సంజీవని అని ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి పేర్కొ న్నారు. సోమవారం వైయ స్సార్ ఆరోగ్య శ్రీ పై ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి అధికారులు, ప్రజా ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఏకంగా ఐదు లక్షల నుంచి రూ.25 లక్ష లు వరకు ఆరో గ్యశ్రీ కార్డు ద్వారా నిరుపేదలు ఉచితంగా అన్ని రకాల వ్యాధులకు చికిత్సలు ప్రభు త్వమే అందించడం జరుగుతుందన్నారు. వైద్య సిబ్బంది రేపటి నుంచి ఇంటింటికి తిరిగి అన్ని రకాల వ్యాధులపై అవగాహన కల్పించి ఆరో గ్యశ్రీ ద్వారా 25 లక్షలు మేర ఉచితంగా వైద్య సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపా రు. ప్రతి నిరుపేద కుటుం బం ఆరోగ్యశ్రీని సద్విని యోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకట రెడ్డి, ఏవో భాగ్యలక్ష్మి, కొట్టువారి పల్లి సర్పంచ్ ఆదినారాయణ, వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఓటరు నమోదుపై అవగాహన

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కేజీబీవి పాఠశాల విద్యా ర్థినులకు సోమ వారం తహశీల్దార్ రవికుమార్, ఎంఈవో తీరుపాల్ నాయక్ ల ఆధ్వర్యంలో ఓటు నమోదు పై అవగా హన కల్పించారు.ఓటు యొక్క ప్రాధాన్యతను వివరించారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవా లన్నారు. ఓటర్ హెల్ప్ లైన్ ద్వారా ఎన్.వి. ఎస్. పి.పోర్టల్ ద్వారా ఓటు నమోదు చేసు కోవచ్చునని, బూత్ స్థాయి అధికారులను సంప్రదించాలని కోరారు. రాజ్యంగ పరమైన ఓటుహక్కు ను వినియోగం ద్వారా అవినీతి రహిత సమా జ నిర్మాణం సాధ్యం మన్నారు. కార్యక్రమం లో ఎస్ఓ శిరీష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే

**కదిరి, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సోమవారం నిర్వహిం చిన వీడియో కాన్ఫరె న్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొ న్నారు. వైఎస్సార్ ఆరోగ్య ఆసరా ద్వారాదేశంలో ఎక్కడాలేని విధంగా ఆరోగ్యశ్రీలో చికిత్స తీసుకున్న రోగి పూర్తిగా కోలుకొని తిరిగి పనుల్లోకి వెళ్లే వరకు వారి జీవనోపా ధికి ఎలాంటి లోటు లేకుండా రోజుకు రూ.225ల చొప్పున నెలకు రూ. 5,000, రెండు నెలలైతే రూ.10,000 లు అలా ఎన్నిరోజు లైనా డాక్టర్ల సూచన మేరకు ఆరోగ్య ఆసరా అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిన ప్రభుత్వం ఇప్పటి వరకు 25,27,870 మందికి అందించిన లబ్ది 1,310 కోట్ల రూపాయలు చెల్లించి నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో ఏటా సగటున కేవలం రూ.1,034 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిన దుస్థితి నుంచి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా ద్వారా ఏడాదికి రూ.4,100 కోట్లకు పైగా ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగిందన్నారు. ప్రతీ అక్కచెల్లెమ్మల ఫోన్లలో దిశ, ఆరోగ్యశ్రీ యాప్ లు ఉండేలా చూడాలి. ప్రతీ ఇంట్లో ఒకరి ఫోన్‌లో ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. కొత్త ఫీచర్లతో కూడిన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులు ఇంటింటికి పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు ముఖ్య మంత్రి వెల్లడించారు. గతంలో 23 లక్షల మందికి అరోగ్య



సేవల నుండి నేడు 53 లక్షల మందికి ఆరోగ్య సేవలు విస్తరణ చేశామని, ప్రభుత్వం రాకముందు 748 ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల నుంచి 2,413 ఆసుపత్రుల ఆరోగ్యశ్రీ వర్తింపు, 4 కోట్ల 25 లక్షల మంది ఆరోగ్యశ్రీ పరిధిలోకి వర్తింపు చేసామన్నారు. ముఖ్యమంత్రిగా తీసుకున్న నిర్ణయాన్ని ప్రాథమిక స్థాయిలో అమలు పరిచేందుకు సంబంధిత అధికారుల పర్యనిరంతరం ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భర్త వైసిపి నాయకులు పరికి సాధిక్, అనిల్ కుమార్ రెడ్డి ,ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, ప్రణీత్ కుమార్ రెడ్డి, మురళి, కౌన్సిలర్ కాసిం, ఇతర నాయకులు మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## పారదర్శకతతో ఓటర్ల జాబితా సిద్ధం చేయండి : ఎలక్టోరల్ అబ్జర్వర్

పుట్టపర్తి మేజర్ న్యూస్: ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులకు సంబంధించి పక్కా రికార్డులు నిర్వహించాలని ఎలక్టోరల్ అబ్జర్వర్ మురళీధర్ రెడ్డి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఈఆర్ఓ, ఎఈఆర్ఓలను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుతోకలిసి ఓటర్ల జాబితా సవరణపై ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్, పెనుగొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ కొండయ్య, తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా ఎలక్టోరల్ అబ్జర్వర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తు.చ తప్పక వంద శాతం పాటిస్తూ ప్రొసీజర్ ప్రకారం తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలన్నారు. వచ్చిన క్లెయిమ్స్ అన్నింటిని పెండింగ్ లో పెట్టుకోకుండా ఎప్పటికప్పుడు ప్రొసీజర్ ప్రకారం క్లియర్ చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రొసీజర్ ఫాలో కాకుండ పక్కా డాక్యుమెంటేషన్ లేకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. ఎలాంటి చిన్న తప్పులు జరిగినా ఎన్నికల సంఘం సీరియస్ గా తీసుకుంటుందని,ఈ మేరకు సంబంధిత ఈఆర్ఓ, ఎఈఆర్ఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పారదర్శకమైన తప్పులు లేని ఓటర్ల జాబితాను తయారు చేయాలన్నారు.ముఖ్యంగా ఫామ్ 6,7,8 ల పెండింగులు, ఇతర ప్రక్రియ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యతగా క్లెయిమ్స్ డిస్పోజల్ జరగాలన్నారు. క్లైములు ఎలా పరిష్కరిస్తారో సంబంధిత రికార్డులను పరిశీలించారు. మంగళవారం పుట్టపర్తి, కొత్తచెరువు, ధర్మవరం మున్సిపాలిటీ నందు ఉదయం 8:30 గంటల నుండి 12 గంటల వరకు క్షేత్రస్థాయిలో నా పర్యటన ఉంటుందని తెలిపారు, పోలింగ్ కేంద్రాలలో బిఎల్ఓ లు ఎలా రికార్డులు నమోదు చేస్తారో, క్షేత్రస్థాయిలో పర్యటన ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా




కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో తొలగింపులు, నమోదుపై సాధారణ రీతిలో నోటి మాటగా కాకుండా నిర్దిష్టమైన ఆధారాలతో రాతపూర్వకంగా ఫిర్యాదులు అందిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే తప్పుడు సమాచారం, ఫిర్యాదులు అందిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 సెక్షన్ 31 ప్రకారం సంబంధిత వ్యక్తులపై కూడా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. డెత్ ఓటర్స్ ఉంటే సంబంధిత వ్యక్తుల సమాచారం ఇస్తే పంచనామా నిర్వహించి డెత్ ఓటర్స్ ను ఓటర్ల జాబితా నుండి తొలగిస్తామన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం - 2024లో భాగంగా చేర్పులు, తొలగింపులకు సంబంధించి పది రోజుల్లోపు దరఖాస్తులను పరిశీలన చేసి పరిష్కరిస్తామన్నారు. దరఖాస్తులను మళ్లీ మరోసారి పరిశీలన చేయడం జరుగుతుందని, ఆరోగ్యకరమైన ఓటరు జాబితా రూపొందించేందుకోసం అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. 18, 19 వయసున్న వారి ఓటర్ల నమోదు కోసం డ్రైవ్ చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, కదిరి వంశీకృష్ణ, ధర్మవరం రమేష్ రెడ్డి, పుట్టపర్తి భాగ్య రేఖ, మడకశిర, పెనుగొండ, ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, వివిధ మున్సిపాలిటీల కమిషనర్లు తాహసిల్దారులు, ఎన్నికల డిప్యూటీ తాసిల్దారులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలపై బిజెపి నాయకుల ఆందోళన

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట జాతీయ రహదారిపై బిజెపి నాయకులు విద్యుత్ చార్జీల పెంపుపై ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, జిల్లా అధ్యక్షుడు శేఖర్, దళిత మోర్చా నాయ కులు, బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలపై విద్యుత్ చార్జీలు పెనుబారం మోపుతోందని మం డిపడ్డారు. పెంచిన చార్జీల కారణంగా ప్రతినెల రూ.280 కోట్లు అదనపు భారం ప్రజలపై మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి విద్యుత్ చార్జీలు పెంచమని హామీ ఇచ్చారని అధికా రంలోకి వచ్చిన తర్వా త ఐదు సార్లు చార్జీల తో పెంపుతో పాటు అదనపు చార్జీలు వేసి ప్రజలను అనేక ఇబ్బం దులు పాలు చేశార న్నారు. పెంచిన చార్జీల ను వెంటనే తగ్గించా లని డిమాండ్ చేశారు. అనంతరం విద్యుత్ సబ్ స్టేషన్ లోకి వెళ్లేం దుకు ప్రయత్నించగా, పోలీసులు వారిని అడ్డుకోవడం జరిగింది. దీంతో నాయకులు, పోలీసులు మధ్య వాగ్వివాదం చేసు కుంది. దీంతో పట్టణ పోలీసులు బిజెపి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. నాయ కులను సొంత పూచి కత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు తలుపుల గంగాధర్, రొద్దం ఉత్తమ రెడ్డి, జి .వెంకటేష్, పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు పాల్గొ న్నారు.



# నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే కేతిరెడ్డి లక్ష్యం

**- మున్సిపల్ చైర్ పర్సన్ కాచర్ల లక్ష్మి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ అభివృద్ధి మేరకే ఎమ్మెల్యే కేతిరెడ్డి తన లక్ష్యంగా ఎంచుకుంటూ ముందడుగు వేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని మున్సిపల్ చైర్పర్సన్ కాచర్ల లక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం 28వ వార్డులో "ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి" అనే కార్యక్రమంనకు వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం 28వ వార్డుకు రాష్ట్ర ప్రభుత్వం డిబిటి ద్వారా సంక్షేమ పథకాలకు అందజేసిన డిస్ప్లే బోర్డును (రూ. 37. 84 కోట్లు)వారు ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్పర్సన్లు మాట్లాడుతూ ఏ ప్రభుత్వము చేయని అభివృద్ధి పనులను నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి పరుస్తూ రాష్ట్ర ప్రజల యొక్క మనసులను దోచుకున్నారని అదేవిధంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడుపుటలో ఆయనకు అనే సాటి అని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో నియోజకవర్గ సమస్యలను ఎప్పటికప్పుడు తెలుపుతూ ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడాన్ని నియోజకవర్గ ప్రజలు కూడా గమనిస్తున్నారని, ప్రతిపక్షాలు అభివృద్ధిని ఓర్వలేకనే బురద చల్లడం సరి అయిన పద్ధతి కాదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ వేముల జయరామిరెడ్డి, వార్డు కౌన్సిలర్ సరితల ఆశాబి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, పట్టణ అధ్యక్షులు బాల్రెడ్డి నీలూరి ప్రకాష్, వార్డు ఇంచార్జ్జు చాంద్ బాషా, సుభాన్ భాష, కౌన్సిలర్లు చింత ఎల్లయ్య, గోరకాటి పురుషోత్తం రెడ్డి, కోఆప్షన్ సభ్యులు కరీం, సచివాలయ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన..



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలం విద్యాశాఖ సమగ్ర శిక్షణలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యో గులు సోమవారం మండ లంలోని ఎమ్మార్సీ కార్యాల యం ముందు నిరసనను చేపట్టారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని లేదా కనీసం అలవెన్స్ తో కూడిన హెచ్ఆర్పీ పాలసీ అమలు చేసి వేతనాలు పెంచాలని రెండవ రోజు పెన్డౌన్ చేస్తూ వారు నిరసనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్స్ ను పరిష్కరించకపోతే 20వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్సి సిబ్బంది ఆజాద్, రాజు, వారాధప్ప, ముత్యాలప్ప, గాయత్రి ,లక్ష్మీనారాయణ సిఆర్ ఎం టి ఎస్ పాల్గొన్నారు.

### వంద శాతం ఉత్తీర్ణతకు

## తల్లిదండ్రుల సహకారం అవసరం

**- హెచ్ ఎమ్ నారాయణరెడ్డి**



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థులకు వారి తల్లిదండ్రుల నుండి ప్రోత్సాహం అవసరం ఉందని తిమ్మాపురం జడ్.పి. హెచ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. సోమవారం విద్యార్థుల తల్లిదండ్రులతో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గత వారం విద్యార్థులు రాసిన పరీక్షల్లో వచ్చిన మార్కులను సబ్జెక్టుల వారిగా వారి ఉపాధ్యాయులు తెలియజేశారు. మంచి మార్కులు సంపాదించిన విద్యార్థులను అభినందిస్తూ, మార్కుల్లో వెనుకబడ్డ విద్యార్థుల పట్ల వారి తల్లిదండ్రులు కూడా సహకారం అందిస్తే ఖచ్చితంగా ఉత్తీర్ణత శాతం 100కు వంద శాతం సాధించేందుకు ఉపాధ్యాయ బృందం సంకల్పించిన విషయాన్ని వారి తల్లిదండ్రులకు స్పష్టం చేశారు. పాఠశాలలో విన్న పాఠాలను ఇంటికి వచ్చిన పిల్లలకు ఒక గంట సేపు పుస్తక పఠనం చేపించడం అలవాటు చేసుకోవాలన్నారు. అలా ప్రభుత్వ స్కూల్లోనీ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే వారి బంగారు భవిష్యత్తుకు బాటలు ఏర్పడతాయి అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మనోహర్ (లెక్కలు), లతామణి, సత్యమాధవి సుజాత, జయన్న, సత్య మాధవి, చంద్రమోహన్, విజయ్, ప్రకాశ్ తదితరులు పాల్గోన్నారు.

# యోగా అనేది మంచి ఆరోగ్యాన్ని ఇస్తుంది

**- మున్సిపల్ చైర్పర్సన్ కాచర్ల లక్ష్మి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** యోగ అనేది మంచి ఆరోగ్యాన్ని ఇస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ కా చర్ల లక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాంస్కృతిక మండలిలో ఓ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా నాలుగవ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తరఫున గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీలో శ్రీ సత్యసాయి జిల్లాలోని బాల బాలికలు యోగా కాంపిటీషన్లో పాల్గొన్నారు. జిల్లా తరఫున కనగానపల్లి కస్తూరిబా స్కూలు, ఏపీ మోడల్ స్కూలు, ముదిగుబ్బ మండలం నుంచి ముగ్గురు పిల్లలు ఆ పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయిలో మూడవ బహుమతిగా కీర్తన ప్రభావతి సాధించడం జరిగిందని యోగా అసోసియేషన్ నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా ప్రతిభ చాటిన వారు ఐదు మంది విద్యార్థులకు అభినందించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ తో పాటు ముఖ్య అతిథులు మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు శరీరానికి మనసుకు యోగ ఎంతో అవసరమని వారు తెలిపారు. ఎప్పుడైతే శరీరం దృఢంగా ఉంటుందో, మనసు ఆత్మవిశ్వాసంగా, ఆత్మస్థైర్యంతో ఉంటుందో అప్పుడు ఉన్నత స్థానమునకు చేరుకుంటారని తెలిపారు.



ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ కాచర్ల లక్ష్మి, ఫ్రమ్ జర్మనీ వెల్గా శాంతి, సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు సత్రశాల ప్రసన్నకుమార్, జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు గాజుల సోమేశ్వర్ రెడ్డి, అనంతపురం జిల్లా యోగా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి చేతులమీదుగా గెలుపొందిన బాల బాలికలకు మెమెంటోలు మెడల్స్ ను వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం యోగా అసోసియేషన్ కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మూతపడ్డ పరిశ్రమలపై

## నినదించిన డివైఎఫ్ఐ నాయకులు

**-సంఘీభావం తెలిపిన డాక్టర్ పత్తి హిమబిందు**



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని కసాపురం రోడ్డు నందు గల ఆర్డీఓ ఆఫీస్ దగ్గర డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మూతబడ్డ పరిశ్రమలు తెరిపించే కార్యక్రమంలో అనంతపురం టిడిపి పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు పాల్గొని, ఈ ప్రభుత్వం కొత్త పరిశ్రమలను తెప్పించడంలోనూ, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలోనూ, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోక పోవడంతో, ఇక్కడికి రావాల్సిన ఎన్నో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయేలా చేసిన ఘనత ఈ ప్రభుత్వానిది అని ప్రజలకు తెలియచేశారు. అనంతరం ఆర్డీఓకు స్పిన్నింగ్ మిల్స్, తోళ్ల పరిశ్రమ, మరియు ఇతర అనేక మూతబడ్డ పరిశ్రమలు తెరిపించి, నిరుద్యోగులు కు ఉపాధి కల్పించాలని, వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎంనాయకులు శ్రీనివాసులు, ఎస్ఎఫ్ఐ నాయకులు రమేష్, నారాయణ, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

### లాటరీ పద్ధతిలో ఇంటి

## పట్టాలను కేటాయించిన ఎమ్మెల్యే..

**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు ముఖ్య మంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి ప్రతిష్టా త్మకంగా చేపట్టిన పేదలందరికీ ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జగనన్న జన్మదినం డిసెంబర్ 21వ తేదీ నాడు పేదలకు అంద చేయు ఇంటి పట్టా లను సర్వేనెంబర్ 1, 21, 41 ,1777 ల నందు దాదాపు 2000 మంది పేదలకు అంద జేయు ఇంటి పట్టా లను లాటరీ పద్ధతిలో కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదా రులకు కేటాయించడం జరిగింది. ఈ కార్య క్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పరికి సాదిక్, పట్టణ అధ్య క్షుడు కొలిమి జిలాన్, కౌన్సిలర్లు కాసిం, రంగారెడ్డి, ఇతర నాయకులు, మున్సి పల్ అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రవేట్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల యాజమాన్యాలు 10 విద్యార్థుల నుంచి పరీక్ష ఫీజు అధికంగా వసూలు చేస్తున్నారని, ఇలాంటి చర్యలపై మండల విద్యాశాఖ అధికారికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని , తక్షణమే అధిక ఫీజుల వసూళ్లను నియంత్రిం చాలని ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షులు భీమేష్ డిమాండ్ చేశారు. సోమవారం సంబంధిత వినతి పత్రాన్ని తహశీల్దార్ శ్రీధర్ మూర్తికి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల నుంచి పరీక్ష ఫీజు తో పాటు పాఠశాల ఫీజులను అధికంగా వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించిన ఉరవకొండ ప్రాంతంలో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రవేట్ పాఠశాల యాజమాన్యాలు ధనార్జన లక్ష్యంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వం పదవ తరగతి నిర్దేశిత ఫీజు రూ. 125లు ఉండగా ప్రవేట్ పాఠశాలల్లో రూ. 600లు నుంచి రూ. 1000లు దాకా ముక్కు పిండి విద్యార్థుల నుంచి వసూళ్ల దందా సాగిస్తున్నారని తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఫీజు కు సంబంధించి రసీదు ఇవ్వకుండా అవినీతికి తెరతీసారని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసిన ప్రైవేట్ పాఠశాలల పై కనీస చర్యలు తీసుకోకపోవడం లో ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. వెంటనే అధిక ఫీజుల వసూళ్లను నిలువరించాలని, లేదంటే ఐక్య విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు నాయకులు రాజశేఖర్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేగటి శివకృష్ణ, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ పేదలకు వరం : సర్పంచ్



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల!యంలో సోమవారం ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి నూతనంగా ప్రవేశపెట్టిన వైయ స్సార్ ఆరోగ్యశ్రీ ద్వా రానేటి నుండి 25 లక్షల రూపాయల వరకు ఆరోగ్య సేవలు ఉచితంగా అందిస్తు న్నట్లు సర్పంచ్ గోవింద్ తెలిపారు. గతంలో ఐదు లక్షల వరకే ఉన్న ఆరోగ్యశ్రీ సేవలు అన్ని రకాల జబ్బులకు సంబంధించి, రాష్ట్రం లోని పేదలు అనారో గ్యం పాలు కాకుండా వారి జీవితాల్లో వెలు గు నింపాలనే ఉద్దేశం తో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టినట్లు వివరిం చారు. ప్రధానంగా వైద్య సిబ్బంది, ఆశా లు, వాలంటీర్లు, ఈ ఆరోగ్యశ్రీని ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించి, పేదలకు సహాయపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్ రోహిత్, సూపర్డెంట్ అసిస్టెంట్ పూల రెడ్డప్ప, మైనార్టీ రాష్ట్ర నాయకులు తుమ్మల శామీర్ భాష, వైద్య సిబ్బంది నాగవేణి, ఏఎన్ఎంలు, ఆశాలు, వాలంటీర్లు పాల్గొ న్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్‌ఫేర్



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి అధ్యక్ష తన మండల స్థాయి సైన్స్ ఫేర్ ను నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఎంఈఓ లు వేమనారాయణ, సురే ష్ కుమార్ హాజరయ్యారు. మండల స్థాయి సైన్స్ ఫెయిర్ లో గ్రూప్ యాక్టివిటీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నల్లమాడ, టీచర్స్ ఆక్టివిటీలో ఏపీఎస్ డబ్ల్యూ ఆర్ రామాపురం, ఇండివిజునల్ యాక్టివి టీలో ఎర్రవం కపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశా లలు సెలెక్ట్ అయినట్లు వారు పేర్కొన్నారు. ఆయా పాఠశాలలు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యా రని ప్రధానోపా ధ్యా యులు తెలియ జేశారు. జిల్లా స్థాయి పోటీలు ఈనెల 22న నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు పాల్గొ న్నారు .

# అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదానంకు విరాళం



మడకశిర మేజర్ న్యూస్ : పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆల యంలో ఆదివారం నిర్వహించే మండల పూజ ,అన్నదాన కార్యక్ర మం కు విరాళం నుంచి దాతృ త్వాన్ని చాటుకున్నాడు ఓ భక్తుడు. గోరంట్ల పట్టణానికి చెందిన పూజారి సుధీర్( ఇండియన్ గ్యాస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ), అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం జరగబోవు మండల పూజ మహోత్సవానికి, అన్నదానం కొరకు తన వంతుగా 50,116/-వేల రూపాయలు విరాళం నగదు ను గురుస్వామి చేతుల మీదుగా సేవా సమితికి సోమవారం ఆలయంలో అందజేసారు.గత వారం అయ్యప్ప దేవాలయంలో జరిగిన పూజ, భజనలో పాల్గొన్ని పూజారి సుధీర్ మండల పూజకు తన వంతుగా సహాయా న్ని అందిస్తానని ప్రకటించారు . ఈ నేపథ్యంలోనే సోమవారం రోజు ఆలయంకు సందర్శించి అయ్యప్పస్వామిసేవా సమితి వారికి విరాళ నగదును అందజేశారు. ఈ సందర్భంగా గురుస్వామి అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్స్ పంపిణీ

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో పదవ తరగతి అభ్యసిస్తున్న 102 మంది విద్యార్థులకు యుటిఎఫ్ సంఘం వారిచే తయారు చేయబడిన మోడల్ పేపర్స్ పుస్తకాలను పివిఆర్ కన్వెన్షన్ అధినేత, రోటరీ క్లబ్ ఆఫ్ కదిరి సభ్యుడు డాక్టర్ గణేష్ కిరణ్, మండల విద్యాశాఖ అధికారి-2 బి.కళ్యా ణి, జిల్లా కార్యదర్శి సి.తాహిర్ వలి, యుటి ఎఫ్ మండల అధ్య క్షుడు కాజా మొహీ రుద్దీన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఇంచార్జ్ ప్రధానోపా ధ్యాయులు సురేష్ అధ్యక్షతన జరిగింది. వారు మాట్లాడుతూ గత సంవత్సరం ఈ మోడల్ పేపర్స్ నుంచి దాదాపు 80 శాతం ప్రశ్నలు పబ్లిక్ పరీక్షల్లో రావడం జరిగింది. విద్యార్థులందరూ వీటిని చక్కగా సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. వక్తలు మాట్లాడుతూ 20 సంవత్సరాలు అనుభవం గల ప్రభుత్వ ఉపాధ్యాయులు ఈ ప్రశ్న పత్ర పుస్తకాలను రూపొందించినట్లు అందించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఈ పుస్తకం ఒక కరదీపికగా, ఫైనల్ టచ్ గా ఉపయోగ పడుతుందని, విద్యా ర్థులందరూ ఉపాధ్యాయుల సహకారంతో చక్కని ఫలితాలు సాధించి, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తేవాలని తెలియ జేశారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయు లు ఇర్ఫాన్ కౌసర్, యుగం ధర్ రెడ్డి, ముబారక్, నాగార్జున పాల్గొన్నారు.



# సంక్షేమాన్ని జనంలోకి తీసుకెళ్లాం : ఎమ్మెల్యే



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని షాహమీ రియా వార్డు సచివా లయం పరిధి నందు ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం లో కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి పాల్గొ న్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి అధికారం లోకి వచ్చిన తర్వాత తన పాదయాత్రలో ఏమైతే హామీ ఇచ్చారో వాటన్నిటిని తూచా తప్పకుండా అమలు పరుస్తూ నేటికీ 98.55 శాతం పైగా పూర్తి చేయడం జరిగింద న్నారు. ఇక్కడ వివక్షత లేకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా జగన న్న ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. మన ప్రభుత్వం చేసిన అభి వృద్ధిని చేపట్టిన సంక్షేమ కార్యక్రమా లను ప్రతి వ్యక్తికి ప్రతి కుటుంబం వద్దకు తీసుకెళ్లామన్నారు. గత ప్రభుత్వాలు చేసి న మోసాలను వివరి స్తూ మన ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలుపడమే కాకుండా జగనన్న ప్రభుత్వంలో ఆ కుటుంబానికి ఏమి లబ్ధి చేకూరినదో వివరిం చాలన్నారు. 2024 ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నజీమున్నీసా సాదిక్, కౌన్సిలర్ షబ్బీర్, పట్టణాధ్యక్షుడు కొలిమి జిలాన్, అనిల్ కుమార్ రెడ్డి, మురళి, శంకర, సంబంధిత అధికా రులు, సచివా లయ సిబ్బంది, వాలం టీర్లు, వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్స్ వితరణ..



కదిరి రూరల్ , మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండలంలోని కే.ఎన్ పాల్యం, కదిరి బ్రాహ్మణపల్లి పాఠశాలలో పదవతరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు సోమ వారం హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మోడల్ పేపర్స్ పుస్తకాలను ట్రస్ట్ అధ్యక్షుడు మూడే రవి నాయక్ పంపిణీ చేశారు. విద్యార్థులకు పరీక్షల సమయం లో ఈ మోడల్ పేపర్స్ చాలా బాగా ఉపయోగపడతాయని అత్యంత మార్కుల సాధనకు మోడల్ పేపర్స్ ఉపయోగించు కోవాలని విద్యార్థులను వారు కోరారు. క్రమంలో ఎస్ టి యు జిల్లా కోశాధికారి డి శ్రీనివాసులు, ప్రధానో పాధ్యా యులు శంకర్ బాబు, స్వరూప, ఉపాధ్యాయులు రవీంద్రా రెడ్డి, రఘు నాథ్ రెడ్డి, రాజ్, పద్మావతి, నాగమణి, సలీం తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో అభాగ్యులు , వృద్ధులు షాపులు నిద్రిస్తున్నారు . ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో వారి ఇబ్బందులు వర్ణనాతీతం. ఇబ్బందులను గమనించిన దాదెం నారాయణరెడ్డి దేవి రెడ్డి మల్లికార్జున రెడ్డి లు దుప్పట్లను అందజేశారు. చలి విపరీతంగా ఉండడం తో అభాగ్యులకు కాస్త ఉపశమనం కలిగించాలన్న కోరిక మేరకు దుప్పట్లను అందించడం జరిగిందని తెలియజే శారు. దుప్పట్లు పంపిణీ చేసిన దాత లకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అమా నుల్లా నితీష్ ఈదుల్లా, సాదిక్, వంశీ, ఆసిఫ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# టెండర్లపైన అవగాహన సదస్సు..

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : ఆర్టీసీ బస్టాండు నందు ఖాళీగా వుండి, వ్యాపారం నకు అనువైన దుకాణ ములు అనగా స్కూ టర్ స్టాండు,మెన్స్ బ్యూటి పార్లర్, ఆఫీసు, మిల్ డైరీ, కూల్ డ్రింక్స్, మొబైల్స్ షాప్, బేకరీ, కంప్యూ టర్ షాపు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్, ఐరన్, వుడ్ షాపు, గోడౌన్లు తదిత ర షాపులు 17 ఖా లీలు ఉన్నాయని డిపో మేనేజర్ మైనేద్దీన్ తెలిపారు. ఈ నెల 28న గురువారం జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం పుట్టప ర్తినందు మధ్యాహ్నం 2.00 గంటలలోపు టెండర్లు జరుగును. ఈ విషయాలపైన ఔత్సాహికులతో 19 మంగళవారం 11.00 గంటలకు డిపోమే నేజరు కార్యాలయం, కదిరిడిపో నందు అవగా హన సదస్సు ఏర్పాటు చేశామని కదిరి డిపో మేనేజరు బి.మైనోద్దీన్ తెలిపారు. కావున ఔత్సాహిక వ్యాపారస్తులు ఈ సమావేశం లో పాల్గొనవచ్చని డిపో మేనేజరు కోరారు.

# క్రీడాకారులకు అభినందనలు



రొళ్ల, మేజర్ న్యూస్ : అనంతపురం పీటీసీ క్రీడా మైదానంలో స్కూల్ స్పోర్ట్స్ అండ్ సాంస్కృతిక కార్యక్రమాల సంఘము, ఆంధ్రప్రదేశ్ వారు నిర్వహించిన రాయల సీమ జోనల్ మేట్ రాష్ట్ర స్థాయి ఎంపికలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలురు పాఠశాలలో క్రీడాకారులైన విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ కనబరచ్చినట్లు ప్రిన్సిపాల్ మైలారప్ప తెలిపారు. వాలీబాల్, క్రికెట్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఎంపికైన క్రీడాకారులు అండర్ -14 నందు పృథ్వీ, శ్రవణ్ కుమార్, చందు, సాయి చరణ్ తేజ్, అండర్ -17లో చంద్రనాయక్, నవీన్ కుమార్, కార్తీక్, విలియం అలాగే క్రికెట్ విభాగంలో విలియం, గోపి, అశోక నాయక్, చందు, ప్రణతి ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ రమేష్, పీఈటీ వెంకట్ నారాయణ, చంద్ర శేఖర్, తదితరులు ఎంపికైనా విద్యార్థులకు అభినందించారు. అలాగే జాతీయ స్థాయికి ఎంపికై పాఠశాల ఉపాధ్యాయులకు తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జనవరి నుంచి పింఛన్ లబ్ధిదారులకు రూ.3000 మంజూరు

అగళి మేజర్ న్యూస్: సామాజిక భద్రతా పింఛన్ కింద లబ్ధి పొందుతున్న పింఛన్ లబ్ధిదారులకు వచ్చేనెల జనవరి ఒకటవ తేదీ నుంచి 3 వేల రూపాయలు పింఛన్ మంజూరు అవుతున్నట్లు సర్పంచ్ సన్నమ్మ రంగప్ప తెలిపారు. రాగే లింగనపల్లి గ్రామ సచివాలయం వద్ద సోమవారం ఏపీకి జగనే ఎందుకు సీఎం కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ పార్టీ ముఖ్య నాయకులు వైఎస్ఆర్సిపి జెండాను, ప్రజలకు అందించిన వివిధ స్కీముల ద్వారా రూ.16.82 కోట్ల రూపాయలకు సంబంధించిన బోర్డ్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాయల్ లింగంపల్లి సర్పంచ్ సన్నమ్మ రంగప్ప మాట్లాడుతూ పింఛన్ లబ్ధిదారులకు వచ్చే నెల నుంచి 3000 రూపాయలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చారన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకి నేరుగా వారి ఖాతాలోకే జమ చేయడం జరిగిందన్నారు.రైతు పథకాలన్నీ కొనసాగాలంటే మళ్ళీ 2024లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా నవరత్నాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, జెసిఎస్ కన్వీనర్లు మహేంద్ర శివన్న సర్పంచ్ సన్నమ్మ రంగప్ప వైస్ ఎంపీపీ హేమంత్ రాజు ఎంపీటీసీలు సతీష్ బసవ రాజ్, చంద్రప్ప, సర్పంచ్ నట రాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ రఘు, లింగరాజు తది తరులు పాల్గొన్నారు.



# డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం

- కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ ప్రారంభం
- జిల్లాలో విస్తృతంగా అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ : తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇక నుంచి డా.వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించడాన్ని, ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్యశ్రీపై మరింత అవగాహన కల్పిస్తూ కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని ప్రారంభించే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.అనంతపురం కలెక్టరేట్ లోని విసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్, రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్ పర్సన్ మీసాల రంగన్న, రాష్ట్ర నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రమీల, నగర పాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ మంజుల, డిసిసిబి చైర్ పర్సన్ లిఖిత, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ మేడా రామలక్ష్మి, జిల్లా మైనారిటీ చైర్ పర్సన్ సైఫుల్ల, మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ ఫయాజ్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిఐఓ యుగంధర్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ ఇక నుంచి డా.వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించడం, కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ గురించి జిల్లాలో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద చికిత్సల వ్యయ పరిమితి రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. ఆరోగ్యశ్రీ యాప్ ను ప్రతి ఒక్కరి సెల్ ఫోన్ లలో డౌన్లోడ్ చేయించే కార్యక్రమం చేపట్టాలన్నారు. దిశ యాప్ ను కూడా డౌన్లోడ్ చేయించాలన్నారు. డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద 3,257 వ్యాధులకు చికిత్సలు అందించడం జరుగుతోందన్నారు. జిల్లాలో 45 ప్రైవేట్ ఆసుపత్రులు మరియు 51 ప్రభుత్వ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ ఆరోగ్య పథకంలో ఎంప్యానెల్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద 3,13,392 లబ్ధిదారులు రూ.662.80 కోట్ల లబ్ధి పొందారన్నారు. కోవిడ్-19 సమయంలో 15,662 మంది రోగులు చికిత్స పొందారని, వారికి రూ.52.142 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. ఆరోగ్య ఆసరా కింద 97,412 మంది రోగులు ప్రయోజనం పొందారని, వారి కోసం రూ.72.08 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన డా.వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించడం, కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని లబ్ధిదారులుఉపయోగించుకోవాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పేజ్-2 కార్యక్రమం జనవరి నెల నుంచి ప్రారంభం కాబోతుందని, అందులో మెడికల్ క్యాంపులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన ఉచిత కార్పొరేట్ వైద్యం అందించే విషయంలో మరిన్ని మెరుగులు దిద్దుతూ, ఆరోగ్యశ్రీలో అతిపెద్ద మైలు రాయిని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్ పర్సన్, పంపిణీ చేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు



## మహిళపై ఎలుగుబంటి దాడి..

**మడకశిర మేజర్ న్యూస్ :** పెంపుడు మేకలనుమేపడానికి పొలం బాట పట్టిన మహిళపై ఎలుగు బంటి దాడి చేసి విచక్షణా రహితంగా గాయపరిచిన సంఘటన మండలపరిధిలో చోటుచేసుకోంది .వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని గోవిందపురం గ్రామానికి చెందిన లక్ష్మీనరసరమ్మ ధైనందిన జీవినంలో భాగంగా మేకలను మేపడానికి సోమవారం ఉదయం పంట పొలాలవైపుకువెళ్ళింది .సాయంత్రం ఇంటికి తిరుగు ముఖం పట్టి గోవిందపురంకు వస్తుండగా మార్గమధ్య సరిహద్దు కర్ణాటక గ్రామం బిదిరికెరే చెరువు సమీపంలోకి రాగానే చెట్ల పొదల మాటను వున్న ఎలుగుబంటి ని గమనించక కాలి బాట దారి వెంట పోతున్న లక్ష్మీ నరసమ్మ పై వున్న ఫళంగా మెరుపు దాడి చేసి తీవ్రంగా గాయ పరిచింది. మహిళ పై దాడి చేస్తుండగా సమీపంలోని పొలం పనులు మూసుకొని ఇంటికి వెళుతున్న పలువురు గుర్తించి గట్టిగా అరుపులు చేయడంతో ఒక్కసారిగా మహిళను వదిలిపెట్టి ఎలుగుబంటి పరిగెత్తుతుందని ప్రత్యక్షంగా వీక్షించిన పలువురు తెలిపారు.ఎలుగు దాడిలో తీవ్రంగా గాయ పడిన మహిళను కుటుంబీకులు 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం లోని ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రికి తరలించారు.

## జిల్లా పోలీసు కార్యాలయం స్పందనకు 142 పిటీషన్లు

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సోమవారం నిర్వహించిన " స్పందన " కార్యక్రమానికి మరియు గ్రామ సచివాలయాల నుండీ జూమ్ ద్వారా మొత్తం 142 పిటీషన్లు స్వీకరించారు. జిల్లా పోలీసు కార్యాలయం స్పందన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతీ పిటీషనర్ తో జిల్లా ఎస్పీ మాట్లాడారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా పోలీసు స్పందన విభాగం 9392926803 కు తెలియజేయవచ్చు అని తెలిపారు. ప్రజలకు సైబర్ క్రైమ్ కు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా ఆన్ లైన్ వెబ్ సైట్ సైబర్ క్రైమ్ ద్వారా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్ సీ ఆర్ పీ) లో , టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్ విజయం భాస్కర్ రెడ్డి, దిశ డీఎస్పీ ఆంథోనప్ప, ఎస్బీ సి.ఐ ఇందిర, తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్‌ను తనిఖీచేసిన డిఎస్పీ



నల్లచెరువు, మేజర్ న్యూస్ : నల్లచెరువు పోలీస్ స్టేషన్ ను కదిరి డిఎస్పీ శ్రీలత సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ లోని రికార్డులు పరిశీలించారు. పెండింగ్ కేసులను పరిష్కరించాలని ఆదేశించారు. స్టేషన్ పరిసరాలని పరిశీలించి, సీజ్ చేసిన వాహనాల వివరాలను తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలరక్షణే ధేయంగా విది నిర్వాహణలో ముందుడాలన్నారు. కార్యక్రమంలో యస్.ఐ లింగన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్, పారా మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయాలి

**కదిరి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ పరిధిలోని కుటాగుల్ల వద్దనున్న వక్ఫ్ బోర్డు ఆస్తి, సర్వే నెంబర్ ఉన్న 400 ఏ లో కాంప్లెక్స్ మైనార్టీ పారా మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఏపీ మెప్మా అధ్యక్షుడు హాజీ ఖాదర్ బాషా డిమాండ్ చేశారు. పారా మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంలోని పేద మైనార్టీ విద్యార్థులు కి అనుకూలంగా ఉంటుందని తెలిపారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడం వల్ల పట్టణ ప్రజలకు తక్కువ అద్దెతో పాటు షాపులు ఇవ్వడం ద్వారా లభిస్తుందని తెలియ జేశారు. ఆ స్థలంలో దాదాపు 300 వరకు షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసే అవకా శం ఉందని పేర్కొన్నారు. చాంద్ బాషా, ఇనయతుల్లా, అబ్బాస్, అలీ ఖాన్, అస్లాం, సాదిక్, ఇంతియాజ్, మన్సూర్, కే .సాదిక్ అలీ, జహాద్ అలీ, షాకీర్ పాల్గొన్నారు.



## వేగంగా అర్జీలను పరిష్కరించాలి

- డిఆర్ఓ గాయత్రి దేవి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**
అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి డిఆర్ఓ గాయత్రి దేవి అర్జీలను స్వీకరించారు.ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో ఆర్డీఓ గ్రంధి వెంకటేష్, డిప్యూటీ కలెక్టర్లు సుధారాణి, ఆనంద్, డీఆర్డీఏ పిడి నరసింహా రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ ప్రజల నుంచి 403 అర్జీలను స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ అర్జీలను ఎలాంటి ఆలస్యం లేకుండా నాణ్యతగా సకాలంలో పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను ప్రత్యేక దృష్టి సారించి క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపించాలన్నారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. అర్జీల పరిష్కారంపై నిత్యం మానిటర్ చేయాలన్నారు. పెండింగ్ ఉన్న అర్జీలను గడువు లోపు పరిష్కరించాలన్నారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా, రీఓపెన్ కాకుండా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.



## ఆందోళనలతో దద్దరిల్లిన ఆర్డీవో కార్యాలయం...



పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని ఆర్డీవో కార్యాలయం ఆందోళనలతో దద్దరిల్లింది. సమస్యల పరిష్కారం కోరుతూ గత ఏడు రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపట్టిన అంగన్వాడీ కార్యకర్తలు సోమవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. నిరసనలో భాగంగా కార్యాలయం ఎదుట అంగన్వాడి మహిళలు పెద్ద ఎత్తున పొర్లుదండాలు నిర్వహించి జగనన్న గోవిందా అంటూ నినాదాలు వ్యక్తం చేస్తూ నిరసన నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్తలకు మద్దతుగా సిఐటియు నాయకులు వారితో కలిసి ఆందోళనలో పాల్గొన్నారు. వారం రోజులుగా విధులు బహిష్కరించి ఆందోళన నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోగా, అంగన్వాడి కేంద్రాల వద్ద ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడం సమంజసంగా లేదని, తమ డిమాండ్లు నెరవేరని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు ఆర్డిఓ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళన నిర్వహించారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో గత 15 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న తమకు వేతనాలు పెంచడం లేదని పేర్కొంటూ ఫీల్డ్ అసిస్టెంట్లు నిరసనకు దిగారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం 26,000 పెంచాలని, మేనేజ్ టార్గెట్ విధానం రద్దుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, మున్సిపాలిటీ పరిధిలోకి విలీనమైన గ్రామపంచాయతీలలో ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపించాలని, అర్హత అనుభవం కలిగిన అసిస్టెంట్లకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, మండల స్థాయిలో బదిలీ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

## యుద్ధభేరి మహాసభకు తరలిరండి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ సాధన కోసం వచ్చే నల జనవరి 31న ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించే మాదిగ యుద్ధభేరి మహాసభకు మాదిగలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని జిల్లా ఆర్అండ్బి గెస్ట్ హౌస్లో ఆయన విలేకరుల సమావేశంలో సమావేశంలో ఓబులేసు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వర్గీకరణ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో చట్టబద్ధత కల్పించాలని, మాదిగల నిరుపేద కుటుంబాలకు మూడెకరాల భూమిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.మాదిగల సమస్యలపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు మాదిగల సమస్యలపై స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు కుల్లాయప్ప ,నాగరాజు, పెద్దన్న ,ఆర్ శ్రీనివాసులు, నరసింహులు, మల్లేశు పాల్గొన్నారు.

## దళితుల ఇళ్లస్థలాలకు అడ్డుపడుతున్న అధికారులను సస్పెండ్ చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం కురుగుంట పంచాయతీ సర్వేనెంబర్ 41,41-3,41-3 బి లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను దక్కకుండా అడ్డుకుంటున్న వైసీపీ నాయకులు అడ్డుకుంటున్నారని, ఇందుకు సహకరిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని అనంతపురం కలెక్టరేట్ ఎదుట సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు బిసిఆర్ దాస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులకు ఇచ్చిన ఇళ్ల సలాల వద్ద పక్కనే రియల్ ఎస్టేట్ వ్యాపారులు లేఅవుట్ వేశారని, ఇక్కడ దళితులు గుడిసెలు వేసుకుంటే తమ ప్లాట్లకు రేట్లు రావని ఎలాగైనా దళితులను అక్కడ నుంచి ఖాళీ చేయించాలని ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అందులో భాగంగానే కొందరు వైసీపీ నాయకులు స్థానికత పేరుతో , దళితుల ఇండ్ల పట్టాలను రద్దు చేశారని, ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని, ఎలాగైనా ఆ భూమిని ఆక్రమించుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇందుకు రూరల్ సీఐ, మండల సర్వేయర్ వారికి సహకరిస్తున్నారని, దళితులకు అనుకూలంగా హైకోర్టులు తీర్పు కూడా వచ్చిందని, కోర్టు దిక్కన కింద కేసులు వేసి వారిని సస్పెండ్ చేసేంతవరకు పోరాడుతామని హెచ్చరించారు. దళితులకు కేటాయించిన స్థలంలోని గుడిసెలు వేసుకుంటామని, ఆ స్థలాన్ని దక్కేంతవరకు పోరాడుతామని హెచ్చరించారు.

## గడపగడపకు మన ప్రభుత్వం

తాడిపత్రి మేజర్ న్యూస్ :తాడిపత్రి పట్టణ పరిధిలోని 16 వార్డ్ నందు గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో సోమవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గడపగడపకు తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ప్రభుత్వం పథకాలు ప్రజలకు లబ్ధి పొందుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ఏకైక వైయస్సార్ ప్రభుత్వం అని తెలిపారు. ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైఎస్ఆర్సిపి నాయకులు, పాల్గొన్నారు.



## సేవా సుప్రీమ్, ఎస్ఎస్ఆర్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి

### – కలెక్టరేట్ ఎదుట విద్యార్థి సంఘాల ధర్నా

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు, స్వీపర్లకు సకాలంలో వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసున్న సేవా సుప్రీం, ఎస్ ఎస్ ఆర్ ఏజెన్సీ లపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరేట్ ఎదుట విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ వీరేంద్ర ప్రసాద్ ,ఐసా విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఆలాం,విద్యార్థి రాజకీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు టివి రామన్న మాట్లాడుతూ 2018లో సేవా సుప్రీం ఎస్ఎస్ఆర్ అనే ఏజెన్సీ కింద సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లు పనిచేస్తున్నారని, వీరికి ఆ సంస్థ ప్రభుత్వ నిబంధనలను ప్రకారం కాంట్రాక్ట్ బేసిక్ కింద గాని రెగ్యులర్ పోస్టులు కానీ ఏజెన్సీ కింద కానీ వారిని విధుల్లోకి తీసుకునేటప్పుడు జాయినింగ్ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఈఎస్ఐ పిఎఫ్ తోపాటు ఉద్యోగ భద్రత కోసమై పై తెలిపిన వివరాల మేరకు ఇవన్నీ పాటిస్తామని ఒప్పందం చేసుకున్నారని తెలిపారు.కానీ ఈ ఏజెన్సీలు మాత్రం ఇవేవీ పాటించకుండా వెట్టి చాకిరి చేపించుకుంటుందని ప్రభుత్వంతో టెండర్లు వేసినప్పుడు అగ్రిమెంట్ చేసుకోవడం జరుగుతుందన్నారు. ఏమనంటే ప్రభుత్వ ఖజానా వద్ద శాలరీలు విషయమై ఆలస్యం అయినా కూడా ఏజెన్సీ వారు ప్రతి నెల ఒకటో తారీకు జీతాలు ఇవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికీ అవేవీ పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఏపీ ప్రభుత్వం సెక్యూరిటీ, స్వీపర్లకు రూ.13 వేలు నుంచి రూ.15 వేల రూపాయలు చెల్లిస్తుందని, అయితే ఏజెన్సీలు మాత్రం కేవలం రూ.



8000 నుంచి రూ. 7.500 రూపాయలు ఇస్తూ, రాష్ట్రవ్యాప్తంగా వేల మంది జీతాల నుంచి నుంచి కోట్ల రూపాయలు దోపిడీ చేస్తుందని మండిపడ్డారు. మహిళ సెక్యూరిటీ గార్డులకు సెలవులు కూడా ఇవ్వడం లేదని, ప్రశ్నిస్తే తొలగిస్తామని ఏజెన్సీ జిల్లా ప్రతినిధి బెదిరింపులకు పాల్పడుతున్నారని , జిల్లాలో జరుగుతున్న అవినీతిని రాష్ట్ర ఏజెన్సీ ప్రతినిధికి తెలియకుండా జాగ్రత్త పడుతున్నారని తెలిపారు. వీటిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి , సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లను ఆప్కాస్ లోకి తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు కోశాధికారి బండారు శంకర్ , జిల్లా కమిటీ సభ్యులు సాయి చరణ్ , ఆంధ్రప్రదేశ్ పాఠశాలల పేరెంట్స్ కమిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు జొల్లు ఓబుల్ రాజు,ఐసా జిల్లా సహాయ కార్యదర్శి పవన్ కుమార్, పట్టణ పేదల సంఘం జిల్లా అధ్యక్షులు వీరనారప్ప, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కిషోర్ , అంబేద్కర్ గురుకుల పాఠశాల ఏజెన్సీల కింద పనిచేసే ఉద్యోగులు పాల్గొన్నారు.

## వయోపరిమితిని 44 సంవత్సరాలకు పెంచాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: గ్రూప్ 1,2 పరీక్షలకు అర్హత వయసు వయోపరిమితి 44 సంవత్సరాలకు పెంచాలని సోమవారం అనంతపురం నగరంలో కలెక్టరేట్ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ,ఎన్ ఎస్ యు ఐ ఆధ్వరంలో డిఆర్ఓ గాయత్రి దేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఓబులేష్ మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుండి ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ కోసం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంతో నిరుద్యోగులు వయోపరిమితి మించిపోయి శాశ్వత నిరుద్యోగులుగా మారుతున్నారన్నారు. నిరుద్యోగ యువకులు ఉద్యోగాలు భర్తీ కోసం అనేక రూపాలలో ఆందోళన కార్యక్రమాలు చేసిన ఫలితంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ 1 గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగుల వయోపరిమితిని 44 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు ప్రస్తుతం విడుదల చేసిన గ్రూప్-1,2 పోస్టులు పెంచాలని పేర్కొన్నారు.వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్నటువంటి రెండు లక్షల 30 వేల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ -1,2 ఉద్యోగాల



సంఖ్యను పెంచి నియామక నోటిఫికేషన్ ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ కోసం ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్న ప్రభుత్వ ప్రకటనను తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. నియమామకాలలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా రోస్టర్ పద్ధతి ప్రకారం భర్తీ కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు ఉమా మహేష్, నాయకులు వంశీ మంజు ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి మోహన్ నాయకులు లిఖిల్ ,శ్రీకాంత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పవన్ ,ప్రదీప్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ,ఔట్ సోర్సింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఏపీ మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అనంతపురం జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సోమవారం నిరసన దీక్షలు జరిగాయి . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ నాయకులు రాజేష్, మల్లికార్జున, కృష్ణుడు చిరంజీవి హాజరయ్యారు.వారు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఒక కుటుంబం గడవడానికి రూ.26,000 అవసరమని ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రతి నెల ఒకటవ తేదీన జీతం వేయాలని, కార్మికులను మోసం చేస్తున్న కాంట్రాక్టర్లను బ్లాక్లిస్టు లో పెట్టాలని, ఆప్కాస్ లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఎంఓయు ప్రకారం ఏ వన్ సంస్థ జీతాలు ఇవ్వడం లేదని వారు ఆరోపించారు. తక్షణం బకాయి ఉన్న మూడు నెలలు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని కాంట్రాక్టర్లను ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వెంకటేష్, లక్ష్మి ,కుమార్, శోభ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలి

### – జిల్లాస్థాయి స్పందనలో ఏపీ ఎంఆర్పిఎస్ నాయకుల విజ్ఞప్తి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని, జిల్లా కలెక్టర్ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ వేసి అధికా రులతో ప్రత్యేక సమావేశం నిర్వహిం చాలని ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన స్పందనలో వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ జిల్లాలో దళితులపై దాడి అన్ని నియోజకవర్గంలో దళితులపై దాడి చేస్తూ భూ అక్రమాలు పెరిగిపోతున్నాయన్నారు. దళితులకు రక్షణ లేక పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఎస్పీ ఆధ్వర్యంలో అధికారులతో ప్రత్యేక విచారణ చేసి దళితులపై దాడి చేసిన చోట్ల ప్రత్యేక ఎఫ్ఐఆర్ నమోదు చేసి సత్వరమే పోలీస్ స్టేషన్లోనే న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు.చిన్న పెద్దన్న ,రాయలసీమ జిల్లాల అధ్యక్షులు రమణ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చెన్నంపల్లి ఓబులేష్ , రామకృష్ణ, పాల్గొన్నారు.



# ఏడో రోజు కొనసాగిన అంగన్వాడీల సమ్మె

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పెరిగిన ధరలతో తమ కుటుంబాల జీవనం కష్టంగా మారిందని, అంగన్వాడి కేంద్రాల నిర్వహణ భారంగా మారిందని, ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీ మేరకు తమ వేతనాలను పెంచాలని రెండేళ్లుగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నా వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గపు చర్యగా సిఐటియు అనుబంధ సంస్థ ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పార్స్ యూనియన్ అధ్యక్షురాలు ధనలక్ష్మి, సభ్యులు శ్వేత నాగు, జ్యోతి విమర్శించారు. అంగన్వాడీల డిమాండ్లు ప్రభుత్వం నెరవేర్చాలని ఉరవకొండలో చేపట్టిన సమ్మె సోమవారంతో ఏడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలు, ఆయాలకు కనీస వేతనం పెంచాలని గత ఏడు రోజుల నుంచి సమ్మెలో పాల్గొన్న ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శించడం సరియైన విధానం కాదని మండిపడ్డారు. సిపిఎం కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి, రైతు సంఘం నాయకులు జ్ఞానమూర్తి అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. గత ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేతగా జగన్ అంగన్వాడి ఉద్యోగులకు వేతనం తెలంగాణ కంటే రూ.1000లు



అదనంగా ఇస్తానని వాగ్దానం చేసినట్లు గుర్తు చేశారు. ఇప్పుడు తెలంగాణలో వర్కర్‌కు రూ.13,650లు, మినీ వర్కర్, హెల్పర్ కు రూ.7,800లు ఇస్తుండగా ఏపీలో రూ.11,500లు రూ.7000లు మాత్రమే ఇస్తున్నారన్నారు. తెలంగాణ కన్నా రూ ఎక్కువ ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు గత ప్రభుత్వం కన్నా ఎక్కువ ఇస్తున్నానని చెప్పడం అంగన్వాడీలను మోసగించడమేనని విమర్శించారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే వరకు తమకు అండగా ఉంటామని సిపిఎం నాయకులు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, నాగమణి, వరలక్ష్మి, ఝాన్సీ, రంగమ్మ, తులసి బాయ్, చాముండేశ్వరి, సల్మా, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల మరమ్మతులకు వెంటనే నిధులు విడుదల చేయాలి

అనంతపురం మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారిని జనసేన నాయకులు కోరారు. సోమవారం జనసేన నగర అధ్యక్షులు శ పొదిలి బాబురావు,జిల్లా కార్యదర్శి సిద్దు లు డిడి కు వసతి గృహంలో సమస్యలను వివరించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మత్తుల కోసం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్లో విధులు నిర్వహిస్తున్న వార్డెన్ లో దాదాపు 5 నెలల నుంచి మెస్ బిల్లులు అకౌంట్లో జమ కాక ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే వార్డెన్లను మెస్ బిల్లులు విడుదల చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాలకు ఒక సారి ప్రతి విద్యార్థులకు ట్రంకు పెట్టెలు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇప్పటికే ఐదు సంవత్సరాల గడిచిన ఇంత వరకు విద్యార్థులకు ఎక్కడ ట్రంకు పెట్టెలు ఇవ్వలేదని తెలిపారు. హాస్టల్లో చాలా చోట్ల సిద్ధలా వ్యవస్థలోకి చేరాయి తక్షణమే సిద్దలా వ్యవస్థలో చేరిన హాస్టల్ లను మార్చి సొంత భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



ప్రస్తుత చలికాలంలో విద్యార్థులకు బెడ్ షీట్లు మాత్రమే ఇచ్చారు. కార్పెట్లు మాత్రం ఎక్కడ ఇవ్వలేదు తక్షణమే కార్పెట్లు ఇవ్వాలని తెలిపారు. ప్రతి హాస్టల్లో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రస్తుతం వర్షాకాలం వల్ల విపరీతంగా దోమలు ఉండడంతో విద్యార్థులకు జ్వరాలు రావడం జరుగుతుందన్నారు. విద్యార్థుల ఆరోగ్యాలు దృష్టి ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం దోమతెరలు అందజేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పేద మధ్య తరగతి విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



# వినియోగదారులు హక్కులు తెలుసుకోవాలి

**– సురేష్ కుమార్ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య ప్రధాన కార్యదర్శి**

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : వినియోగదారులు తమ హక్కుల తో పాటు బాధ్యతలు కూడా తెలిసినప్పుడే సరైన న్యాయం జరుగుతుందని రాష్ట్ర వినియోగదారుల సమైక్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ అధికారి రామకృష్ణ అధ్యక్షతన జాతీయ వినియోగదారుల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆన్లైన్ లావాదేవీలలో చాలా జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలని తద్వారా మోసాలకు గురైతే ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు అవకాశం ఉందని వివరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అందువల్ల గ్రామీణ ప్రాంతాల లో సైతం వినియోగదారులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. వినియోగదారుల సమస్యలు ఎలా పరిష్కరించాలన్న విషయంపై ప్రభుత్వం పాఠ్యపుస్తకాలలో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారులు విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై ఏ విధంగా స్పందించాలి ఏ విధంగా ప్రమాదాలు ఎదుర్కోవాలి ప్రమాదాలు జరిగినప్పుడు ఎవరిని సంప్రదించాలి అనే ప్రత్యేక కార్యక్రమాన్ని విద్యార్థులకు డెమో ద్వారా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినియోగదారుల రక్షణ మండలి సభ్యులు ధర్మవరం నారాయణమ్మ, కదిరి రామిరెడ్డి, తాడిమర్రి వెంకటేష్, సంఘాల ప్రతినిధులు కుళ్లాయప్ప, రాధమ్మ, వెంకటలక్ష్మి, ప్రధాన ఉపాధ్యాయులు సుధాకర్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# మూడు నెలలు ఆగుదాం.. జగనన్న మన వద్దకు వస్తాడు...

**– సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు**



కదిరి, మేజర్ న్యూస్ : మూడు నెలలు ఆగుదాం జగనన్న ఇళ్ళ వద్దకే వచ్చి అమ్మ మీకు వడ్డానం కిరీటం పెడతాము ఫ్యాను గుర్తుకు ఓటు వేసి నన్ను మళ్లి ముఖ్యమంత్రి చేయం డి అని వచ్చే సమ యం ఆసన్నమైనదని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు పేర్కొన్నారు. అంగన్వాడి వర్కర్స్ సమ్మె లో భాగంగా 7వ రోజు ఆర్డిఓ కార్యా లయం వద్ద సమ్మె కార్యక్రమాన్ని కొనసా గించారు. సిఐటియు నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరే కిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న దౌర్జ న్యాన్ని ఆయన అంగన్వాడి వర్కర్స్కు వివరించారు. ప్రజలకు రక్షణగా నిలవాల్సిన ముఖ్యమంత్రి ప్రజలకు పేద పిల్లలకు సేవలు అందిస్తున్న అంగ న్వాడి కేంద్రాల తలుపులను బద్దలు కొట్టి పోలీసులను అడ్డుపెట్టుకొని రాక్ష సత్వం పాలన కొనసా గుతున్నారని విమర్శిం చారు. జగనన్న పాలనకు 90 రోజులు చరమగీతం పాడుదా మని ఆయన అన్నారు. అంగన్వాడి వర్కర్స్ కు న్యాయ బద్ధమైన డిమాండ్లను పరిష్కరించి వారికి తెలంగాణ కంటే ఎక్కువ జీతం ఇస్తానని చెప్పినా జగన్మోహన్ రెడ్డి నేడు ఎందుకు మడమతిప్పి ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక ఆడబిడ్డలకు అన్యా యం చేస్తున్నారని ఓబులు పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేలుకొని అంగన్వాడీ వర్కర్స్ న్యాయవిద్ధమైన సమస్యలను పరిష్క రించి వారికి ఆదుకో వాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ నేపథ్యంలోనే సిఐటియు నాయకులు ఓబులు జివిఎల్ నరసింహులు, బాబ్జాన్, జగన్మోహన్, బడా సుబ్బిరెడ్డి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మా బున్నిసా కలిసి ఆర్డిఓ వంశీకృష్ణకు వినతి పత్రాన్ని అందించారు.

# అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం

హిందూపురం మేజర్ న్యూస్: శ్రీ అయ్యప్ప స్వామి మాలను ధరించి నియమ నిష్టలతో భక్తిశ్రద్ధలతో కఠోర మండల దీక్షను పాటించి శబరిమలైకి వెళ్లి అయ్యప్ప స్వామి దర్శనాన్ని చేసుకుని తమ భక్తిని చాటుకునే అయ్యప్ప భక్తులు అనేకమంది.



హిందూపురం పరిగి రోడ్ లో గల హిందూపురం మార్బుల్స్ గ్రానైట్ టైల్స్ యూనియన్ వారు సోమవారం నాడు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించరు. అదేవిధంగా యూనియన్ వారు తమ కార్యాలయం నందు దీక్షలో ఉన్న అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి అయ్యప్ప కృపకు పాత్రులయ్యారు.